తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :220 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 23 శనివారం నవంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

ఇక బిజెపికి

## నిద్రలేని రాత్రులు తప్పవు

వయనాడ్ నుంచి ప్రియాంక గెలుపు ఖాయం

అన్నా చెల్లెల్లు ఇద్దరూ లోక్‌సభలో ఏకిపారేస్తారు

కాంగ్రెస్ నేత సచిన్ పైలెట్ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,నవంబర్22తెలుగు వెలుగు:**

రాహుల్‌కు తోడు ప్రియాంక కూడా పార్లమెంట్‌లో అడుగు పెట్టబోతున్నారని, ఇక అధికార పార్టీకి వణుకు తప్పదని కాంగ్రెస్ పార్టీ నేత సచిన్ పైలెట్ అన్నారు. ఇద్దరు నేతలు అధికార పార్టీని ఏకి పారేస్తారని అన్నారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభకు ఇటీవల ఉప ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బరిలో దిగిన ప్రియాంకాగాంధీ కచ్చితంగా విజయం సాధిస్తారని పార్టీ నేత సచిన్ పైలెట్ పేర్కొన్నారు.

వివరాలు 2లో

## రైతుల భూముల్లో ఫార్మాసిటీ ఏర్పాటు వద్దు

సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**హైదరాబాద్,నవంబర్22తెలుగు వెలుగు:**

రైతుల పంటలు పండించే భూముల్లో ఫార్మాసిటీ ఏర్పాటు చేయడాన్ని సీపీఐ వ్యతిరేకిస్తుంది. గిరిజనుల భూములు వారికే ప్రభుత్వం అప్పగించి ఫార్మాసిటీని జనావాసాలు లేని చోట ఏర్పాటు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లాకేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మంద పవన్‌తో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

వివరాలు 2లో

చెరువుల ఆక్రమణలపై

## హైడ్రా దృష్టి

అధికారులతో కీలక సమావేశంలో నిర్వహించిన రంగనాథ్



**హైదరాబాద్,నవంబర్22తెలుగు వెలుగు:**

ఇకపై చెరువులు అన్యాక్రాంతం కాకుండా హైడ్రా చీఫ్ రంగనాథ్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైడ్రా ఈ ఏడాది జూలైలో ఏర్పడిందని.. అర్బన్ డిజాస్టర్స్, ఎంక్రోచ్‌ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. శుక్రవారం బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు కమిషనర్ రంగనాథ్ కీలక సమావేశం నిర్వహించారు. రిటైర్డ్ ఈఎన్సీలు, ఇరిగేషన్ సీఈలు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీనియర్ అధికారులతో సమీక్ష సమావేశంలో

వివరాలు 12లో



గడప గడపకు చేరేలా

## విస్తృత కార్యక్రమాలు

ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం

7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాల్లో కార్నివాల్

అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్,నవంబర్22తెలుగు వెలుగు:**

ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని సూచించింది.

వివరాలు 2లో

## సన్నాలకు 500 బోనస్ విడుదల

రైతుల ఖాతల్లోకి నేరుగా జమ



**హైదరాబాద్,నవంబర్22తెలుగు వెలుగు:**

సన్నాలు పండించిన అన్నదాతల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. రైతుల ఖాతాల్లో క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ డబ్బులు జమవుతున్నాయి. శుక్రవారం పలు జిల్లాల రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమయ్యాయి. ఇందుకు సంబంధించిన మెస్సేజ్ లు రైతుల మొబైల్ ఫోన్లకు వస్తున్నాయి.

వివరాలు 12లో

# భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి





వాటిని మరింతగా పటిష్టం చేసుకోవాలి

లోక్‌మంథన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పిలుపు

రెండురోజుల పర్యటన ముగించుకుని ఢిల్లీకి ప్రయాణం

**హైదరాబాద్,నవంబర్22 తెలుగు వెలుగు:**

భారతీయ సంస్కృతి, ఆచారాలను నిరంతరం పటిష్ఠం చేయాల్సి ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో లోక్‌మంథన్ ప్రధాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెలకొల్పాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా లోక్ మంథన్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. '2018లో రాంచీలో లోక్‌మంథన్ కార్యక్రమంలో పాల్గొన్నా. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పటిష్ఠానికి ఈ ప్రయత్నం గొప్పది. ఇందులో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నా. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతిలో భాగం. ఇది ఇంద్రధనస్సులోని సౌందర్యాన్ని సూచిస్తుంది' అని ద్రౌపదీ ముర్మ అన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేసే గొప్ప కార్యక్రమం అని లోక్ మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. భారతదేశ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, మన పరంపర చాలా ఘనమైనవి అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి మాట్లాడతాం..

వివరాలు 2లో

## కాంగ్రెస్ పార్టీది గల్లీలో ఒక నీతి! ఢిల్లీలో మరో నీతి?

అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ సమర్థిస్తున్నారా?

కాంగ్రెస్‌ది డబుల్ స్టాండర్డ్

తెలంగాణలో చేసుకున్న ఒప్పందాలకు మద్దతిస్తున్నారా?

దానికి దేశవ్యాప్తంగా ఒక్కటే విధానం ఉండాలి కదా?

రూ.100 కోట్లు అదానీ నుంచి విరాళం తీసుకుంది

రాహుల్ ను సూటిగా ప్రశ్నించిన కేటీఆర్




**హైదరాబాద్,నవంబర్22తెలుగు వెలుగు:**

తెలంగాణలో అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ప్రతి రోజు అదానీని విమర్శించే రాహుల్ గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలకు మద్దతిస్తున్నారా? చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంపై కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. పారిశ్రామికవేత్తలు ఎవరూ ఊరికే విరాళాలు ఇవ్వరని మహారాష్ట్ర ఎన్నికల సభల్లో రాహుల్ గాంధీ చెప్పారు. "నీకిది, నాకది" అని ఏదో పెద్దదే ఆశించి ఇస్తారని అన్నారు. మరీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.100 కోట్లు అదానీ నుంచి విరాళం తీసుకుంది. రాహుల్ గాంధీకి తెలిసి తీసుకున్నారా? లేక తెలియకుండా తీసుకున్నారా?

వివరాలు 2లో

అనర్హతపై స్పీకర్‌దే

## తుది నిర్ణయం



తగిన సమయంలో నిర్ణయం తీసుకునే అధికారం

ఐదేళ్ల అసెంబ్లీ కాలం దృష్టిలో పెట్టుకోవాలని సూచన

నాలుగు వారాల గడువు పెడుతూ ఇచ్చిన తీర్పు కొట్టివేత

అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సిజె ధర్మాసనం సంచలన తీర్పు

**హైదరాబాద్,నవంబర్22తెలుగు వెలుగు:**

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌దేనని కూడా స్పష్టం చేసింది.

వివరాలు 12లో

## ఆదానీతో మోడీది ఆర్ధిక బంధం



ఆదానీని వెంటనే అరెస్ట్ చేయాలి

తెలంగాణలో ఆదానీకి ఇంచుభూమిూ ఇవ్వలేదు

కెటిఆర్ వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ మండిపాటు

**హైదరాబాద్,నవంబర్22తెలుగు వెలుగు:**

వివరాలు 12లో

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## రేవంత్ వర్సెస్ కేటీఆర్ చుట్టూ తెలంగాణ రాజకీయం

తెలంగాణ రాజకీయం గత కొద్దిరోజులుగా రేవంత్ వర్సెస్ కేటీఆర్గా నడుస్తోంది. ఓవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, అసమర్థ పాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తుంటే.. అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా సీఎం రేవంత్కు పాలన చేతకావడంలేదని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ టార్గెట్ చేయగా.. కేటీఆర్ను కాంగ్రెస్ టార్గెట్ చేస్తోంది. రెండు పార్టీల కంటే ఇద్దరు వ్యక్తుల మధ్య వార్గా తెలంగాణ రాజకీయాల్లో గత కొద్దిరోజులుగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఊచలు లెక్కపెట్టాల్సి వస్తోందంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. భారత రాష్ట్ర సమితి రాజకీయ వ్యూహం పక్కా ప్లాన్ ప్రకారం వెళ్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కన్నా రేవంత్ రెడ్డినే ఎక్కువ టార్గెట్ చేస్తోంది. ఒక్కో సారి కాంగ్రెస్ పార్టీని రేవంత్ నాశనం చేస్తున్నారని రాహుల్ కు చెబుతున్నారు కేటీఆర్. గాంధీభవన్ లో గాడ్సే అని.. గాడ్సే శిష్యుడు రేవంత్ అని తాజాగా కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని ప్రత్యేకంగా బలహీనం చేయాల్సిన పని లేదు..రేవంత్ ను బలహీనం చేస్తే చాలని బీఆర్ఎస్ భావిస్తోంది. హైకమాండ్ వద్ద రేవంత్ పలుకుబడి తగ్గించగలిగితే..ఆయన పనైపోయినట్లేనని తమ పని సులువు అవుతుందని అనుకుంటున్నారు. కేసీఆర్కు ఎదురు లేదు అనుకున్న రోజుల్లో.. ఆయనకు పోటీగా ఉన్న నేత దరిదాపుల్లో లేరు. అయితే కింది స్థాయి నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి పదేళ్లలోనే సీన్ మార్చేశారు. కేసీఆర్ కు తానే ధీటైన నేత అని నిరూపించారు. దీంతో ప్రజలు ఆయన వైపు మొగ్గారు. కేసీఆర్ ని గద్దె దించి సీఎం పీఠం అయన ఎక్కారు. ఒక వేళ రేవంత్ కాకపోతే కాంగ్రెస్ పార్టీలో కేసీఆర్ కు ధీటైన నేత ఎవరూ లేరన్న అభిప్రాయం ఉండేది. 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడానికి అదే కారణమని 2023లో గెలవడానికి కేసీఆర్ ధీటైన నాయకత్వం ఉండటమే కారణమని రాజకీయ విశ్లేషకులు చెబుతారు. రేవంత్ రెడ్డి ఇంకా యాభైల్లోనే ఉన్న నాయకుడు. ఆయన ఇప్పుడు సీఎంగా స్థిరపడిపోతే తెలంగాణలో ఆయనకు మించిన లీడర్ ఉండరు. ఈ విషయం రాజకీయాల్లో పండిపోయిన బీఆర్ఎస్ అధినేతకు తెలియనిది కాదు. ప్రస్తుతానికి రేవంత్ కు ఉన్న పవర్ హైకమాండ్ వద్ద ఉన్న పలుకుబడితో ముడిపడి ఉంది. ఆయనను హైకమాండ్ వద్ద బలహీనపరిస్తే ఆటోమేటిక్ గా తెలంగాణలోనూ బలహీనమవుతారని అప్పుడు కాంగ్రెస్ కూ దిక్కుండనది బీఆర్ఎస్ పెద్దలు ఆలోచిస్తున్నారు. అందుకే ఏకపక్షంగా రేవంత్ కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నారు. ఆయనతో పాటు కొడంగల్ నియోజకవర్గాన్ని సోదరుని తరపున చూసుకుంటున్న రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డిపైనా ఆరోపణలు చేస్తున్నారు. ఆయన కుటుంబసభ్యులపై పదే పదే ఆరోపణలు చేస్తున్నారు. విషయం ఉన్నా లేకపోయినా దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదులు చేసి ఏదో జరుగుతోందన్న అభిప్రాయం కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ వ్యూహం రేవంత్ రెడ్డి కి అర్థమై ఉంటుంది. కాంగ్రెస్ పార్టీని కాదని తనను టార్గెట్ చేస్తున్నారని.. తన కుటుంబాన్ని టార్గెట్ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీని దెబ్బకొట్టాలని అనుకుంటున్నారని ఆయనకు సులువుగానే అర్థమైపోయి ఉంటుంది. అందుకే విజయోత్సవ సభల్లో రేవంత్ కేసీఆర్ పై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. తాను బీఆర్ఎస్ ను తొక్కకుంటూ వచ్చానని మరోసారి మొలకెత్త నీయనని హెచ్చరికలు జారీ చేశారు. అంటే.. తెలంగాణ రాజకీయం రేవంత్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా మారడం స్పష్టమైంది. ఐతే, బీఆర్ఎస్కు అర్థంకాని విషయం ఏమిటంటే..ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానం మునపటిలా బలంగా లేదు. పైగా, రేవంత్ని దించేస్తే. ఆ స్థాయి ప్రజాకర్షణ కలిగిన నేత ఎవరు? ఈ ప్రశ్నకు కాంగ్రెస్ అధిష్టానం దగ్గర సమాధానం లేదు..అదే రేవంత్ బలం..బీఆర్ఎస్కు ఇప్పటికే ఈ విషయం అర్థం కావాలి.

## కాంగ్రెస్ పార్టీది గల్లీలో ఒక నీతి! ఢిల్లీలో మరో నీతి?

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ జాతీయ పార్టీ. దానికి దేశవ్యాప్తంగా ఒక్కటే విధానం ఉండాలి కదా? కానీ ఢిల్లీలో అదానీ మంచివాడు కాదు%ూ% గల్లీలో మాత్రం అదానీ మంచోడు. కాంగ్రెస్ పార్టీది గల్లీలో ఒక నీతి%ూ% ఢిల్లీలో మరో నీతి? బీజేపీది డబుల్ ఇంజిన్ అంటున్నారు. మరి కాంగ్రెస్‌ది డబుల్ స్టాండర్డ్స్? కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు.అదానీ వ్యవహారంలో కాంగ్రెస్ వాళ్లు గుడ్ అదానీ, బ్యాడ్ అదానీ అనే విధానం పాటిస్తున్నారు. వాళ్ల పార్టీకి చందాలు ఇచ్చి ఆర్థికంగా సాయం చేస్తే గుడ్ అదానీ అంటారు. అది వేరే పార్టీలతో కలిసి వ్యాపారాలు చేస్తే బ్యాడ్ అదానీ అంటారు. తెలంగాణలో అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా? తెలంగాణ కన్నా తక్కువ తలసరి ఆదాయం ఉన్న కెన్యా ప్రభుత్వం ఆత్మగౌరవంతో వ్యవహరించింది. అదానీ మీద అమెరికాలో కోర్టు తీర్పు ఇవ్వగానే, అదానీతో వ్యాపార సంబంధాలను రద్దు చేస్తామని కెన్యా అధ్యక్షుడు ప్రకటించారు. రాహుల్ గాంధీ మాత్రం అదానీ దుర్మార్గుడు అంటారు. మరి కెన్యా ఒప్పందాలు రద్దు చేసుకుంటే మీరు ఎందుకు రద్దు చేయటం లేదు? అదానీ నుంచి రూ.12,400 కోట్ల వ్యాపార ఒప్పందాలు చేసుకున్నారని కేటీఆర్ గుర్తు చేశారు. రాహుల్ గాంధీ వెంటనే మీ ముఖ్యమంత్రికి ఫోన్ చేసి అదానీతో ఒప్పందాలు రద్దు చేయమని ఆదేశించాలి. ప్రధానితో అదానీ దోస్తీని విమర్శించే రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి అదానీతో దోస్తీ చేస్తే ఎందుకు ఊరుకుంటున్నారు? అదానీతో వ్యాపారం దేశానికి నష్టమని రాహుల్ గాంధీ అంటారు. మరి తెలంగాణకు ఏ విధంగా మేలు జరిగిందో చెప్పాలి. కాంగ్రెస్ హైకమాండ్‌ను కాదని తెలంగాణలో అదానీకి రెడ్ కార్పెట్ వేశారా? అలాగైతే కాంగ్రెస్ పరంగా అది చాలా నష్టం చేసే పని. వెంటనే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల కూడా అదానీతో ఒప్పందాలను పునసమీక్షించాలని కోరారని కేటీఆర్ గుర్తు చేశారు.స్కిల్ యూనివర్సిటీకి విరాళం సరియైనదేనని రాహుల్ గాంధీ భావిస్తున్నారా? అదానీ అవినీతి పరుడని రాహుల్ గాంధీ అంటుంటారు. అలాంటి వ్యక్తితో వ్యాపారం ఎందుకు చేస్తున్నారు? ఇదంతా రాహుల్ గాంధీకి తెలిసే జరుగుతుందని భావిస్తున్నాం. రేవంత్ రెడ్డి గారిపై వెంటనే చర్యలు తీసుకోండి. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన వంద కోట్లు వెనక్కి ఇవ్వండి. రామన్నపేటలో అదానీ సిమెంట్ ఫ్యాక్టరీకి ప్రజాభిప్రాయ సేకరణకు ప్రజలు వ్యతిరేకిస్తుంటే కాంగ్రెస్, బీజేపీ ఎందుకు నోరు విప్పడం లేదు? దేశం ప్రతిష్ట మంటగలిసిపోతే బీజేపీ ఎందుకు స్పందించటం లేదు? బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ ప్రయోజనాల కోసం నిజమైన పోరాటం చేస్తోంది. అదానీ వ్యవహారంపై ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ వెంటనే స్పందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అదానీ బండారం మళ్లీ అంతర్జాతీయంగా బయటపడింది. అమెరికా నుంచి ఆఫ్రికా సహా దేశంలో ఆయన వ్యవహారంపై ప్రకంపనలు మొదలయ్యాయి. అదానీపై కేసు పెట్టాలని, జేపీసీ వేయాలని ఎన్నిసార్లు కోరినప్పటికీ ప్రధాని మోడీ పట్టించుకోలేదు. అదానీ కంపెనీలకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు రెండుసార్లు బయటపడింది. అమెరికాలో ఓ కోర్టు అదానీ సంస్థ లంచాలు ఇచ్చినట్లు తీర్పు చెప్పింది. గతంలో హిండెన్ బర్గ్ అనే సంస్థ కూడా అవకతవకలు జరిగినట్లు చెప్పింది. . 5000 కోట్లు గ్రీన్ ఎనర్జీ, 5000 కోట్లు డేటా సెంటర్, సిమెంట్ పరిశ్రమ పెట్టుబడులు ఇలా మొత్తం రూ.12,400 కోట్ల పెట్టుబడులు చేసుకున్నామని చెప్పారు. తెలంగాణ డిస్కంలను అదానీకి అప్పగించేందుకు ఓల్డ్ సిటీ బిల్లుల వసూళ్ల డ్రామా మొదలుపెట్టారు. అదానీకి డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు కుట్ర చేశారు. యాదాద్రిలోని రామన్నపేటలో సిమెంట్ పరిశ్రమ వద్దని ప్రజలు వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పట్టించుకోలేదు. ఏ మూసీ శుద్ధి అంటున్నారో అదే మూసీ సిమెంట్ ఫ్యాక్టరీ కారణంగా మురికి మాయం అవుతుందని చెప్పినా పట్టించుకోలేదు. ప్రజాభిప్రాయ సేకరణ చేసినట్లుగా మమ అనిపించి అదానీకి సహకరించే పని చేశారు. పైన బడే భాయ్ ఆదేశించటంతో%ూ%కింద చోటా భాయ్ ఆచరించాడని కేటీఆర్ ధ్వజమెత్తారు.దీంతో అదానీ గుండె ఉప్పొంగిపోయి స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్ల విరాళం ఇచ్చాడు. ఇవన్నీ వ్యవహారాలు కూడా కుట్ర అని మేము భావిస్తున్నాం. రూ. 12,400 కోట్లతో తెలంగాణలో అదానీ సామ్రాజ్యాన్ని తీసుకొచ్చే పని చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఇంట్లో నాలుగు గంటల పాటు అదానీ సమావేశమయ్యారు. అదానీ వ్యాపార విస్తరణ తెలంగాణలో ఇంత జరుగుతుంటే కాంగ్రెస్ హైకమాండ్‌కు తెలియదా? చిన్న కార్పొరేషన్ పదవికి కూడా కాంగ్రెస్‌లో హైకమాండ్ పర్మిషన్ కావాలి. మంత్రి వర్గ విస్తరణకు కూడా ఇప్పటివరకు హైకమాండ్ పర్మిషన్ ఇవ్వలేదు. అలాంటప్పుడు అదానీతో ఒప్పందాలకు కాంగ్రెస్ హైకమాండ్ పర్మిషన్ లేదని భావించాలా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

## గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు

మొదటి పేజీ తరువాయి

అన్ని శాఖల అధికారులు ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు జరపాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా నెల 30న మహబూబ్ నగర్‌లో రైతు దినోత్సవం సభ డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో కన్నుల పండగగా కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంకల్పించారు. పండుగ వాతావరణంలో ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించనున్నారు. రాష్ట్రస్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పలు సూచనలు చేశారు. మావేశానికి మంత్రులు ఉత్త మ్ , పొంగులేటి, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా, ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విప్లవాత్మక పథకాల అమలు, కార్యక్రమాలను రాష్ట్రంలోని ప్రతి గడప గడపకు చెర వేసేలా విస్తృత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం నేడు సాయంత్రం సచివాలయంలో సమావేశమైంది. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ- సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ శాఖల కార్యదర్శులు, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం సందర్భంగా ప్రజా విజయోత్సవాలు ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. హైదరాబాద్ లోని ఎల్.బీ స్టేడియంలో పాఠశాల విద్యార్థుల దినోత్సవం, వరంగల్ లో మహిళా దినోత్సవం కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, అదేవిధంగా ఈనెల 30 వ తేదీన మహబూబ్ నగర్ లో రైతు దినోత్సవం నిర్వహిస్తున్నట్టు వివరించారు. అదేవిధంగా డిసెంబర్ 7, 8, 9 తేదీలలో హైదరాబాద్ ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో కన్నుల పండగగా కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ మూడు రోజుల ఉత్సవాలలో మహిళలు, పిల్లలు, పౌరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటికే, ప్రతీ జిల్లాలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా జరుగుతున్నాయని, అదేవిధంగా ప్రతీ గ్రామ స్థాయి నుండి, మండలాలు, జిల్లా స్థాయి వరకు ఈ ప్రజా విజయోత్సవాలు పండగ వాతావరణంలో నిర్వహించాలని తెలియచేసారు. ప్రతీ శాఖలో ఈ సంవత్సర కాలంలో అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలపై అంతర్గతంగా వేడుకలు నిర్వహించుకోవాలని డిప్యూటీ సి.ఎం ఆదేశించారు. ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విజయాలను ప్రతీ వ్యక్తికీ చేరవేసేలా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ బడులలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది పాలనలో సాధించిన విజయాలను సక్సెస్ స్టోరీలను తమ వెబ్సైట్లో, సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న దాదాపు 70 లక్షల స్వయం సహాయక మహిళలకు సున్నా వడ్డీ పథకం, బ్యాంకు లింకేజీలు, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తదితర మహిళా సాధికారత పథకాల వివరాలన్నీ వారికి చేరవేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ విజయాలపై ప్రత్యేకంగా రూపొందించిన హోర్డింగులు, షార్ట్ ఫిలిం లు, తదితర ప్రచార అంశాలను హోర్డింగులు, ప్రకటనలు, సోషల్ మీడియాలా ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో ఉన్న దాదాపు 25 వేల ఆర్టీసీ బస్సుల పై ఈ హోర్డింగులు ఏర్పాటు చేయాలను అన్నారు. ప్రధానంగా ప్రభుత్వ గ్యారెంటీలలో భాగంగా అమలు చేస్తున్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ. 500 లేక్ గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ కవరేజి పెంపు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ విషయా సంస్థల ఏర్పాటు తదితర పథకాలపై పాఠశాల విద్యార్థులు వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, ఈ ప్రజా విజయోత్సవాలు పురస్కరించుకొని రాష్ట్రంలో నర్సింగ్, పారా మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం, 200 విద్యుత్ సబ్ స్టేషన్ల ప్రారంభం, 9007 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందచేయడం, ఆరు ప్రధాన పాలసీలను ముఖ్యమంత్రి గారిచే ప్రారంభించుకోవడం తదితర కార్యక్రమాలను కూడా చేపడుతున్నామని వివరించారు.

## భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

మొదటి పేజీ తరువాయి

ఇదే మన బలం, ఇదే మన స్థైర్యం అని తెలిపారు. ఇన్ని భిన్న సంస్కృతులు ఒకేచోట ఉండటం నిజంగా చాలా గొప్ప విషయం అన్నారు. ఇవన్నీ కలిసిన సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనదన్నారు. వనవాసి, నగరవాసి అని లోకమంథన్ కార్యక్రమంలో.. అహల్యాబాయ్ హోల్కర్, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరాంగనల పై ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని తెలిసి హర్షం వ్యక్తం చేశారు. వారి ప్రేరణ ఎప్పటికీ మనకు అవసరం అన్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తుండటం అభినందనీయం అన్నారు. ఇండోనేషియా సహా వివిధ దేశాల ప్రతినిధులు ఈ వేదిక ద్వారా తమ సంస్కృతిని ప్రదర్శిస్తుండటాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. భారతదేశ ఆధ్యాత్మిక భావనలు, కళలు, సంగీతలు, విద్య, వైద్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందాయన్నారు. ప్రపంచానికి మనం జ్ఞాన దర్శనం చేశామన్నారు. ప్రపంచమంతా ప్రస్తుత సమయంలో మళ్లీ భారతదేశ జ్ఞానాన్ని పంచాల్సిన అవసరం ఏర్పడింది. విదేశీ శక్తులు శతాబ్దాలుగా మన మీద జులూం ప్రదర్శించాయి. మన సంస్కృతిని, భాషను, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను విధ్వంసం చేశాయి. మనలో ఐకమత్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని తెలిపారు. మనలో బానిస మూలాలను చొప్పించారన్నారు. కానీ మన దేశ ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ.. వీటిని నిరంతరం జీవింపజేశారన్నారు. ఇకపైనా వీటిని కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. భారతదేశం బానిసత్వ మూలాలను తొలగించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజ్ పథ్ పేరు కర్తవ్యపథ్ మారిందన్నారు. దర్బార్ హాల్ పేరు.. గణతంత్ర మండప్ గా మార్చామన్నారు. ఇది బానిసత్వ ఆలోచనలను తొలగించే దిశగా జరుగుతున్న ప్రయత్నం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. ఇటీవల.. ఓ హైకోర్టులో మహిళా జడ్జి విగ్రహాన్ని ప్రారంభించారన్నారు. కానీ ఆ విగ్రహం కళ్లకు నల్లని గంతల కట్టలేదని, ఇది మనం సాధిస్తున్న మార్పుకు సంకేతం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమన్నారు. ఐకమత్యం, సమరసతే మన సభ్యత.. మన భవిష్యత్తు అన్నారు. ఈ దిశగా మనమంతా కలిసి పనిచేద్దామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. లోక్ మంథన్ కార్యక్రమం అనంతరం బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుగు ప్రయాణం అయ్యారు. నేటితో రాష్ట్రపతి రెండు రోజుల పర్యటన ముగింది.

## రైతుల భూముల్లో ఫార్మాసిటీ ఏర్పాటు వద్దు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో బీజేపీ హిందూ ముస్లింల మధ్య గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. లగచర్ల ఫార్మాసిటీని ఫోర్త్ సిటీగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రూ.2 లక్షల పైన పంట రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని, వీటిపై ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలని పార్టీ క్యాడర్‌కు ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఏం చేసిందని, మరో నాలుగేండ్లలో ఏమి చేస్తారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ వందేళ్ల ఉత్సవాలను రాష్ట్రంలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. సమావేశంలో గడప మల్లేశ్, దయానంద్,జనార్దన్, బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇక బిజెపికి నిద్రలేని రాత్రులు తప్పవు

మొదటి పేజీ తరువాయి

అంతేకాకుండా పార్లమెంటులో ప్రియాంక, రాహుల్ గాంధీ లు కలిస్తే భాజపాకు నిద్రలేని రాత్రులు వస్తాయన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈమేరకు వ్యాఖ్యానించారు. 'వయనాడ్ నుంచి ప్రియాంక చరిత్రాత్మక విజయం సాధించాలని అందరం ఎదురుచూస్తున్నాం. ఆమె చాలా సంవత్సరాలుగా పార్టీలో పనిచేస్తున్నారు. ఒకానొక సమయంలో ఆమె రాహుల్‌గాంధీ, సోనియా గాంధీ, రాజీవ్‌గాంధీలకు మద్దతుగా విస్తృతమైన ప్రచారం చేశారు. కాబట్టి ఆమె దేశవ్యాప్తంగా అందరికీ తెలిసిన మహిళ. పార్టీ ప్రధాన కార్యదర్శిగా క్యాడర్‌ను చైతన్యపరచడంలో ఆమె తన సత్తా చూపారు. పార్లమెంట్‌లో కేరళలోని ప్రజల కోసం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న మహిళలు, యువకుల కోసం ఆమె తన గళాన్ని విప్పుతారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీ ఉండటంతో ప్రభుత్వం మరింత జవాబుదారీతనంగా వ్యవహరించే పరిస్థితి నెలకొంది. ఈక్రమంలో పార్లమెంటులో రాహుల్, ప్రియాంకలు కలిస్తే భాజపా, ఎన్డీఏలకు నిద్ర లేని రాత్రులే మిగులుతాయి' అని ఆయన తెలిపారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ఆయన రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు వచ్చాయి. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ప్రియాంక పోటీకి దిగారు. ఈనెల 13న వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నికలు జరిగాయి. ఈనెల 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

## అదానీపై వచ్చిన ఆరోపణలపై

# ప్రధాని సమాధానం చెప్పాలి..

### -అదానీ వ్యవహారంతో దేశానికే అంతర్జాతీయంగా చెడ్డపేరు

-ఆయనను వెంటనే అరెస్టు చేసి విచారించాలి..

-సెబీ చైర్మన్ ను ఆ పదవి నుంచి తప్పించాలి ..

-రాహుల్ గాంధీ మాటలు నేడు నిజమయ్యాయి..

-వేలకోట్ల ఆరోపణలు ఉన్న ఆదానీ స్వేచ్ఛగా ఎలా తిరుగుతారు..

-అదానీకి మోదీ రక్షణగా ఉంటున్నారు..

-ఈసారి తప్పించుకోవడం అసాధ్యం ..

-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు డిమాండ్

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 22)

అవినీతి ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైన వ్యవహారంలో అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీని కేంద్ర ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి విచారించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు.అదానీపై అమెరికాలో వచ్చిన అవినీతి ఆరోపణలపై ఆయన ప్రియ మిత్రుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం ఇవ్వాలని సూచించారు.శుక్రవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ అదానీ అవినీతి వ్యవహారం వల్ల అంతర్జాతీయంగా దేశానికే అప్రతిష్ట, చెడ్డపేరు తెచ్చి పెడుతుందని మండిపడ్డారు. అనేకసార్లు అదానీపై ఆరోపణలు వచ్చినా ప్రధాని మోదీ ఆయనను కాపాడుతున్నారని పేర్కొన్నారు. మోదీ అదానీలా బంధం భారత్ లో ఉన్నంత వరకే సురక్షితమని,అమెరికాలో ఆయన అవినీతి వ్యవహారం బయటపడిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పదేపదే అదానీ అవినీతి వ్యవహారాన్ని నిరంతరం ఎండగడుతున్నా ప్రధాని మాత్రం మౌనం వహించారని పేర్కొన్నారు. అదానీ విషయంలో రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నేడు నిజమయ్యాయని, ఇప్పటికైనా ప్రధానమంత్రి కళ్ళు తెరిచి అదానీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారతదేశంలోని విద్యుత్ ప్రాజెక్టులను దక్కించుకోవడానికి పలు రాష్ట్రాలు అధికారులకు అదానీ 2238 కోట్ల లంచాలు ఇచ్చారంటూ అమెరికాలో కేసు నమోదైన నేపథ్యంలో ఆదానీని వెంటనే అరెస్టు చేయాలని సూచించారు.అదేవిధంగా అదానీని రక్షిస్తున్న సెబీ చైర్ పర్సన్ మాధబి పురి బుచ్ ను ఆ పదవి నుంచి వెంటనే తప్పించాలని డిమాండ్ చేశారు. అదానీ ఒక భారతదేశంలోనే కాక అమెరికా తో



పాటు ఇతర దేశాల్లోనూ చట్టాలను ఉల్లంగిస్తున్నారని ఆరోపించారు. అటువంటి వ్యక్తి బయట స్వేచ్ఛగా ప్రధాని మోదీ సన్నిహిత్యం వల్లే తిరుగుతున్నారని ధ్వజమెత్తారు. చిన్నచిన్న కారణాలపై ఏకంగా ముఖ్యమంత్రిలానే అరెస్టు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం గౌతమ్ అదానీ అంశంలో ఉదాసీనతంగా వ్యవహరించడం ఆశ్చర్యం కలుగుతున్నదని పేర్కొన్నారు. సోమవారం నుంచి ప్రారంభం పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అదానీ అంశాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సారథ్యంలో ఎంపీలు లేవనెత్తి కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడతారని పేర్కొన్నారు. భారతదేశానికి చెందిన ఒక ప్రముఖ వ్యాపారవేత్త పై విదేశాల్లో అభియోగాలు రావడం అంతర్జాతీయంగా దేశ ప్రతిష్టను దెబ్బతీస్తుందన్నారు. ఈ వ్యవహారం వల్ల దేశంలోని కోట్లాదిమంది పేద, మధ్యతరగతి ప్రజలు, చిన్న, మధ్య స్థాయి పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు మధుపరులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం అదానీని అరెస్టు చేసి అవినీతిపై విచారణ జరపాలని వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యక్తులతో దేశానికే ప్రమాదమని పేర్కొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి!

హైదరాబాద్:నవంబర్ 22 తెలుగు వెలుగు ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులను ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించారు.పనులు జరుగుతున్న తీరును అధికారులను సీఎం అడిగి తెలుసుకు న్నారు. డిసెంబర్ 9న సెక్రటేరియట్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమం త్రి,ఆవిష్కరించనున్నారు.రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు ఆగస్టు 28న సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు.యూపీఏ తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం ప్రకటన చేసిన రోజు.. సోనియాగాంధీ బర్త్‌డే.. రాష్ట్రంలో కాంగ్రెస్? పార్టీ ప్రమాణ స్వీకారం చేసిన రోజైన...డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు చేయాలని సీఎం రేవంత్? రెడ్డి, గతం లోనే నిర్ణయించిన విషయం తెలిసిందే....



## మహబూబ్నగర్ కలెక్టరేట్ లో బీసీ కమీషన్ చైర్మన్ ను కలిసి మెమోరండం అందజేసిన జిల్లా నాయకులు

( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 22)

మహబూబ్నగర్ కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ గోపి శెట్టి నిరంజన్ ని కలిసి రజకుల సమస్యలపై మెమోరండం అందజేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు ఎస్.రాజు ,పట్టణ అధ్యక్షులు సిహెచ్. నాగరాజు,పట్టణ ఉపాధ్యక్షులు బాలు బండారి,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మడేలయ్య నాగేష్........జిల్లా అధ్యక్షులు ఎస్.రాజు మాట్లాడుతూ 77 సం.ల ఎస్సీ జాబితాలో చేర్చాలని పోరాటం చేస్తున్న మాకు న్యాయం చేయాలని,రజక ఫెడరేషన్ ను ఏర్పాటు చేసి చైర్మన్ నియమించాలని,10 లక్షల రూ. రజక బంధు ప్రకటించాలని,45 సం.లు నిండిన వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో ధోభీ పోస్టులు మరియు కాంట్రాక్టు మాకే కేటాయించాలని, మండల కేంద్రంలో అధునాతన మోడ్రన్ వాషింగ్ మిషనరి ఏర్పాటు చేయాలని, 10 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించాలని బీసీ కమీషన్ చైర్మన్ నిరంజన్ దృష్టికి తీసుకువెళ్లారు అందుకు వారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.




## పెద్దిరెడ్డికి ఇంతకు మించిన అవమానం ఏముంటుంది ?

తెలుగు వెలుగు ప్రతినిధి



సీనియర్ నేత పెద్దిరెడ్డిని జగన్ రెడ్డి హ్యూమలేట్ చేశారు. ఆయన స్థాయికి అతి చిన్న పదవి అయిన పీఏసీ సభ్యుడి పదవికి పోటీ చేయమని చెప్పి ఆయన పత్తా లేకుండా పోయారు. కనీసం ఓటింగ్ కు కూడా రాలేదు. ఆయన రాలేదని మిగతా ఎమ్మెల్యేలు కూడా రాలేదు. పీఏసీ సభ్యుడిగా ఎన్నిక కావాలంటే పదో వంతు సభ్యుల మద్దతు ఉండాలి. అంత బలం వైసీపీకి లేకనే జగన్ మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా కూడా రాలేదు.పీఏసీ సభ్యుడికి ఆ బలం వచ్చే అవకాశం లేదు. అయినా జగన్ పెద్దిరెడ్డిని పోటీ చేయమన్నారు. కానీ ఓటింగ్ ప్రారంభం కాక ముందే తాము బాయ్ కాట్ చేస్తున్నట్లుగా వైసీపీ ప్రకటించింది. దీనికి కారణం ఉన్న పదకొండు మంది ఎమ్మెల్యేలు కూడా ఓటింగ్ కు రాకపోవడమే. స్వయంగా పార్టీ అధినేత జగన్ ఓటింగ్ కు రాకుండా అంసెబ్లీ ప్రారంభమయ్యే సమయానికి బెంగళూరు వెళ్లిపోయారు. దీంతో మరికొంత మంది ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారు.తమ పార్టీకి ఉన్న ఓట్లు కూడా పెద్దిరెడ్డికి రాకపోతే పరువు పోతుందన్న ఉద్దేశంతో బాయ్ కాట్ చేయడమే మంచిదని నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. అయితే ఏ మాత్రం ఆలోచన లేని రాజకీయం చేయడం వల్ల పెద్దిరెడ్డి వంటి నేతకు ఘోర అవమానం జరిగిందని వైసీపీ వర్గాలంటున్నాయి.. ఇలాంటి పరిస్థితిని పెద్దరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి చేతిలో కూడా ఎదుర్కోని ఉండరని అంటున్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో సమాచారాన్ని స్పష్టంగా నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

తెలుగు వెలుగు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 22

ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వేలో ఎన్యుమరేటర్లు సేకరించిన సమాచారాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్ లైన్ లో స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి సర్వేలో సేకరించిన సమాచారాన్ని డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్ లైన్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుండి చేపట్టిన సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వే ప్రక్రియలు సేకరించిన ప్రతి సమాచారాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని, ఎన్యుమరేటర్లు ప్రభుత్వం నిర్దేశించిన సర్వే నమూనాలో నమోదు చేసిన సమాచారాన్ని అక్షర దోషాలు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని, డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఎలాంటి అశ్రద్ధ వహించకూడదని తెలిపారు. దివ్యాంగుడైన జాకీర్ పాషా రెండు చేతులు లేకపోయినా తన కాలివేళ్ళతో డాటా ఎంట్రీ చేస్తున్న తీరును పరిశీలించి అభినందించారు. డాటా ఎంట్రీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసే విధంగా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తహసిల్దార్ కిరణ్ కుమార్, సిబ్బంది, టాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## తీగలగుట్టపల్లిలో విద్యుత్ ఉప కేంద్రం ఏర్పాటు కోసం కలెక్టర్ కు వినతి పత్రం

### కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్..

(తెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 22)

కరీంనగర్ నగరపాలక సంస్థ 1వడివిజన్ తీగలగుట్టపల్లి లో విద్యుత్ ఉపకేంద్రం (సబ్ స్టేషన్) ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం రోజున స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. తీగల గుట్టపల్లిలో 13500 గృహ విద్యుత్ కనెక్షన్ లు ఉన్నాయని , ప్రస్తుతం ఇక్కడ ప్రాంతంలో లో వోల్టేజి సమస్య తీవ్రంగా ఉందని, ప్రతిరోజు రెండు నుండి నాలుగు గంటల విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఫిర్యాదులో తెలిపారు. ముఖ్యంగా లో ఓల్టేజి సమస్యతో ప్రజల విలువైన విద్యుత్ గృహోపకరణ వస్తువులు కాలిపోతున్నాయని, విద్యుత్ అంతరాయంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన చేసిన నిర్మాణానికి భూమి విషయంలో అడ్డంకులు ఏర్పడ్డాయన్నారు. తీగల గుట్టపల్లిలోని సర్వే నెంబర్ 120 లో250 కె. ఎల్ వాటర్ ట్యాంక్ వద్ద ప్రభుత్వ భూమి ఉందని , ఆ ప్రాంతంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి అనుకూలంగా ఉంటుందని, ఆ స్థలాన్ని నిర్మాణం కోసం గుర్తించాలని కోరారు. విద్యుత్ శాఖ కూడా విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి సిద్ధంగా ఉన్నందున తీగల గుట్ట ప్రజల విద్యుత్ సమస్య ను పరిష్కరించడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## దసరా ఉత్సవాల్లో పాల్గొన్న

### మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు

పాపన్నపేట/మెదక్, నవంబర్ 22:(తెలుగు వెలుగు ప్రతినిధి),

గిరిజనుల దసరా ఉత్సవాల్లో భాగంగా పాపన్నపేట మండలం లోని మొదల కుంట తండాకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త శంకర్ నాయక్ ఆహ్వానం మేరకు శుక్రవారం జరిగిన ఉత్సవాల్లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు.మొదల కుంట తండాలోని ఆలయంలో జగదాంబ మాత ను,సేవా లాల్ మహారాజ్ ను దర్శించుకున్నారు.అనంతరం శంకర్ నాయక్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.తదనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.ఇందులో భాగంగా కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,గోవింద్ నాయక్,ఆకుల శ్రీనివాస్,శ్రీకాంత్ అప్ప,గౌస్,నరేందర్ గౌడ్,ప్రవీణ్ గౌడ్,గణేష్,లక్ష్మణ్ విట్టల్,ఆబేద్ హుస్సేన్,గిరిజన సోదరులు తదితరులు ఉన్నారు.





## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటానికి సన్నద్ధంకండి

డిసెంబర్ ఒకటి నుండి 5 వరకు జరిగే ప్రోగ్రామ్ లన్ని సక్సెస్ చేయాలి...

బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి...

( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 22 )

అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం , ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేకపోయిందని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల పై పోరాటాలకు మానకొండూరు నియోజకవర్గ బిజెపి శ్రేణులు సిద్ధం కావాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం రోజున తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్లోని శ్రీ తపాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణ ఆవరణలో బిజెపి మానకొండూరు నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పార్టీ ఆధ్వర్యంలో డిసెంబర్ 1 నుండి 5 జరిగే ప్రోగ్రామ్ ల గురించి మానకొండూరు నియోజకవర్గం బిజెపి శ్రేణులతో విస్తృత చర్చ జరిపి అభిప్రాయాలను సేకరించారు. అనంతరం ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను నిరసిస్తూ డిసెంబర్ 1న మానకొండూరు నియోజకవర్గం లో నీ అన్ని మండలాల మీదుగా భారీ వాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రోగ్రాంలో భాగంగా మానకొండూరు నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభకు కూడా ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గ ట్టడానికి, ప్రజలకు అండగా నిలబడడానికి పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజానీకానికి ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు, డిక్లరేషను అమలు చేసేవరకు బిజెపి విడిచిపెట్టదన్నారు. ఇట్టి సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, జిల్లా అధికార ప్రతినిధి , ప్రోగ్రాం కోకన్వీనర్ అలివేలు సమ్మిరెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర , మాజీ సర్పంచ్ ఏలేటి చంద్ర రెడ్డి, మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, రాపాక ప్రవీణ్, నాయకులు లక్ష్మణాచారి, దొంగల రాములు, గడ్డం అరుణ్, తిరు



### ఈనెల 23, 24 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెనింగ్.అన్ని

# పోలింగ్ కేంద్రాలలో ఓటరు నమోదు.

**జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే వారందరూ దరఖాస్తు చేసుకోవాలి.**

**జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు.**

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**



ఎస్ ఎస్ ఆర్ -2025 ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా రెండవసారి ఈనెల 23, 24 తేదీలలో (శనివారం, ఆదివారం) ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9,10 తేదీలలో ప్రత్యేక ఓటరు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, తిరిగి రెండవ సారి శని, ఆదివారాలు (తేదీ: 23.11.2024,24.11.2024) జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఆయా పోలింగ్ కేంద్రాల బూత్ స్థాయి ఎన్నికల సిబ్బంది ఓటర్ నమోదు దరఖాస్తుల స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 1జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండు యువతీ యువకులు ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నూతన ఓటరు నమోదు (ఫారం 6) తో పాటు తప్పుల సవరణ, అడ్రస్ మార్పు(ఫారం 8), చనిపోయిన వారి పేర్లు జాబితా నుండి తొలగింపు కోసం (ఫారం 7) దరఖాస్తులు సైతం ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చదువుతో పాటు అదనంగా ఒక్కొక్క రంగం లో స్కిల్ నైపుణ్యత పొంది ఉపాది అవకాశాలు పొందాలి

**జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

**(అదిలాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

యువజన సర్వీసుల శాఖ సెట్విన్ ఆద్వర్యం లో వృత్తి నైపుణ్యం కేంద్రం ద్వారా నిరుద్యోగ యువతకు 3 నెలల పాటు ఇచ్చిన ఉచిత శిక్షణా కార్యక్రమం లో శుక్రవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణా లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా శిక్షణా కేంద్రం లో టైలరింగ్, కంప్యూటర్, సీసీ కెమెరాలు, మొబైల్ రిపేరింగ్, మరియు కంప్యూటర్ శిక్షణ, రిఫ్రిజరేటర్, ఎయిర్ కండిషన్ లలో 3 నెలల కాల పరిమితులలో శుధిక్షుతులైన అభ్యర్థుల ద్వార శిక్షణా ఇవ్వడం జరుగుతుందని, నిరుపేద యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దీనిద్వారా లబ్ధి పొందాలని సూచించారు. ఈ కేంద్రం లో ఇప్పటి వరకు ఐటిడిఎ, ఉమెన్ వెల్ఫేర్, స్పాన్సర్డ్ చేయబడిన విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఈ శిక్షణా లో ఉత్తీర్ణులైన వాటికి సర్టిఫికెట్ అందజేసి, చదువుతో పాటు అదనంగా ఒక్కొక్క రంగం లో స్కిల్ నైపుణ్యత పొంది ఉపాది అవకాశాలు పొందాలని అన్నారు. ఈ మూడు నెలల శిక్షణా లో 120 మంది యువత శిక్షణా పొందారని అన్నారు. ఈ సందర్భంగా శిక్షణా పొందిన వారిని పరిచయం చేసుకొని నేర్చుకున్న శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని అనారు టైలటింగ్ నేర్చుకున్న సిబ్బంది ద్వాక్రా గ్రూపు లో సభ్యులుగా చేరాలని అనారు. ఈ కార్యక్రమంలో %ఎంశీ% వెంకటేశ్వర్లు, %ఏషీ% సవిత, ఫ్యాకల్టీ, సిబ్బంది, ప్రిన్సిపాల్ రవీందర్, %వ్షె% ఇంఛార్జి, బల్ రాం, లలిత, సాగర్, విశాల్, సునీల్, తదితరులు ఉన్నారు.




## డిసెంబర్ 1న చేపట్టాబోయే మాదిగల విజయ గర్జన సభకు ముఖ్య అతిథులుగా పాల్గోనలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ని ఆహ్వానించిన

**మాజీ మంత్రి వర్యులు కాంగ్రెస్ నేత డాక్టర్ ఏ చంద్రశేఖర్**

**కాంగ్రెస్ పార్టీ మాదిగ నాయకుల బృందం**

**హైదరాబాద్: తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల దళిత డిక్లరేషన్ లోఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటించిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున కార్గె బలపర్చిన రాహుల్ గాంధీ మొదటి నుండి దళితులకు అండగా నిలబడి వారి అభివృద్ధి కీ తోడ్పాటు అందించింది కాంగ్రెస్ పార్టీ.ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కు కట్టుబడింది కాంగ్రెస్ పార్టీ. ఎస్సీ వర్గీకరణ చేయుటకు ఉషామేహర కమిషన్ వేసింది కాంగ్రెస్ పార్టీ.సుప్రీం కోర్టు లో వర్గీకరణ కు అనుకూలంగా వాదించటానికి అడ్వాకెట్స్ ను నియమించి వాదించి గెలిపించింది కాంగ్రెస్ పార్టీ.సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తూ అసెంబ్లీ లోఎస్సీ ఉప వర్గీకరణ చేస్తామని ప్రకటించి అసెంబ్లీ లో డప్పు కోటింది కాంగ్రెస్ పార్టీ.ఎస్సీ వర్గీకరణ చేయుటకు మంత్రి వర్గ ఉపసంఘం, మరియు ఏక సభ్య కమిషన్ వేసి డిసెంబర్ వరకు రిపోర్ట్ కోరింది కాంగ్రెస్ పార్టీ.ఎస్సీ ఉప వర్గీకరణ కు ఎవరు అడ్డుపడ్డ ఆగకుండా ముందుకు సాగుతుంది కాంగ్రెస్ పార్టీ.ఎస్సీ కులాలకుఎస్సీ ఉప వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం చేయటానికి సిద్దపడ్డ కాంగ్రెస్ పార్టీ కీ అండగా నిలబడటానికి " డిసెంబర్ 1 న మాదిగల విజయ గర్జన సభ " సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించడం జరుగుతుంది. ఈ సభ కాంగ్రెస్ పార్టీ మాదిగ నాయకులు మరియు మాదిగ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ సభ కు ముఖ్య అతిథిగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని ఆహ్వానించుటకు డాక్టర్ ఏ. చంద్రశేఖర్ మాజీ మంత్రి వర్యులు, మరియు దేవని సతీష్ మాదిగ గజ్జెల కాంతం, ఉట్ల వరప్రసాద్, మెంటేపల్లి రాములు ఉన్నారు. ఈ సభ కు మరో ముఖ్య అతిథితులుగా మంత్రి దామోదర రాజానర్సింహా , ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ మరియు మాదిగ ఎమ్మెల్యే లు పాల్గొంటారు అని తెలిపారు.





### విజయవంతంగా శిక్షణను పూర్తి చేసుకున్న

# 149 మంది ఎస్సీటీపీసి కానిస్టేబుళ్ళు

**ప్రజలకు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలి**

**సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావలి**

**నీతి నిజాయితీలతో విధులను నిర్వర్తించాలి**

**చట్టాన్ని ఉల్లంఘించకుండా రాజ్యాంగ ధర్మాన్ని పాటిస్తూ విధులను నిర్వర్తించాలి.**

**పోలీసు సేవలో ప్రతి ఒక్కరూ అంతర్భాగమే, పోలీసు వ్యవస్థలో విజయం సాధించాలంటే కుటుంబ సభ్యుల సహకారం తప్పనిసరి**

**జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.**

**మెదక్, నవంబర్ 22:(తెలుగు వెలుగు ప్రతినిధి),**

మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. మాట్లాడుతూ.. మెదక్ జిల్లా నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 149 మంది ఇందులో 52 మంది సివిల్ కానిస్టేబుళ్లు, 26 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు, 56 మంది సాయుధ ధళ కానిస్టేబుళ్లు, 15 మంది సాయుధ ధళ మహిళా కానిస్టేబుళ్లు, వివిద పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని ఈ రోజు జిల్లాకు రావడం జరిగిందని అన్నారు.

సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం ఉన్న పోలీస్ శాఖలో చేరి శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు నుండి పోలీస్ శాఖలో పూర్తి భాధ్యతలు నిర్వహించేందుకు నియమించబడ్డారని అన్నారు. అప్పగించిన భాధ్యతలు సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఫిట్నెస్ చాల ముఖ్యమని అన్నారు. అదే విధంగా అవినీతి ఆరోపణలు లేకుండా, ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు అదరిస్తారని అన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్ళతో కూడుకున్న ఉద్యోగం అని, శారీకంగా, మానసికంగా ధృడంగా ఉన్నప్పుడే ఎలాంటి సవాల్లనైనా ఎదుర్కొనగలం అన్నారు. ఈ ట్రైనింగ్ అనంతరం కూడా రోజు వ్యాయామం చేసి ఫిట్ గా ఉండాలన్నారు. పోలీసు శాఖ అంటేనే క్రమ శిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని ట్రైనీ కానిస్టేబుల్స్ కు సూచించారు. పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న






అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ , కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలని. పోలీసింగ్ కు ముఖ్యమైనది క్రమశిక్షణ అంతే కాకుండా పోలీస్ అంటేనే త్యాగనిరతి అని మీరు సమాజంలో నేరాలు కట్టడి చేస్తూ సమాజంలో చెడును నిర్మూలిస్తూ సమాజంలో పోలీస్ విధులు నిర్వహిస్తారు కాబట్టి మీరు చేసే ప్రతీ పనిని సమాజంలో ప్రతీ ఒక్కరు గమనిస్తుంటారని అందుకే మీరు మంచి నడవడికతో పోలీసు ప్రతిష్టను పెంపోందించడానికి కృషి చేయాలని తెలియజేశారు. మీ యొక్క సత్ప్రవర్తన, వ్యవహారశైలితో ప్రజల ఆత్మగౌరవానికి ఎలాంటి భంగము కల్పించకుండా పోలీసు శాఖ యొక్క పేరు ప్రతిష్టలను పెంచుతారని, ప్రతీ ఒక్కరు ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని మనసార భావిస్తానని అన్నారు. జిల్లాకు మరియు మన రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్. మహేందర్ , సాయుధ ధళ డిఎస్పీ రంగ నాయక్ , ఏ.ఓ మతి మణి సూపరింటెండెంట్ వలియా నాయక్ ,ఆర్.ఐ శైలేందర్ , అల్తాఫ్, ఆర్. ఎస్.ఐలు నరేష్, మహిపాల్ మరియు మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలి

**తెలుగు వెలుగు కూసుమంచినవంబర్ 22**

గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరాందించాలని కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి.శ్రీనివాసరెడ్డి అన్నారు.కూసుమంచి మండలంలోని చేగోమ్మ గ్రామంలో బొల్లం నాగేశ్వరరావు రజిత దంపతులకు చెందిన వినాయక వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. గ్రామం ప్రజలకు ఎటువంటి లాభాపేక్ష లేకుండా స్వచ్ఛమైన త్రాగు నీరు తక్కువ ధరకు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు



## వైరా ఎం.యల్.ఏ.శ్రీ రాందాస్ నాయక్ గారిని కలిసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన

**మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ:-మోదుగు.జోగారావు మరియు ఉద్యమకారులు వేల్పుల.నరసింహారావు**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని,హేమచెంద్రాపురం(ఎదురుగడ్డ)లో వైరా నియోజకవర్గ ఎం.యల్.ఏ.అన్నయ్య కీ.శే.మాలోత్.వాల్య మరణవార్త తెలుసుకొని,వారి నివాసంలో గౌ.శ్రీ రాందాస్ నాయక్(%మీూా%)గారిని కలిసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు,కాంగ్రెస్ జిల్లా నాయకులు,తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులు వేల్పుల.నరసింహారావు తదితరులు








## సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

రామకృష్ణారెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బి. బి. పాటిల్ గారు జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి గార్లతో కలిసి పాల్గొన్న %దీ.జీ.వీ% రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌ! శ్రీ! నరేన్ దేశ్ పాండే గారు మరియు రాష్ట్ర నాయకులు అధికార ప్రతినిధులు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఆందోల్ అసెంబ్లీ స్థానాన్ని గిరిజనులకు కేటాయించాలి

**గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ డిమాండ్**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

జరగబోయే డిలిమిటేషన్ లో ఆందోల్ నియోజకవర్గ శాసనసభ స్థానాన్ని గిజనులకు కేటాయించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ అన్నారు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఉమ్మడి మెదక్ జిల్లాలో గిరిజలు ఎమ్మెల్యే కాలేకపోయారు రాజకీయ పార్టీలు అత్యధిక జనాభా, అత్యధిక ఓట్లు ఉన్న గిరిజనులకు అసెంబ్లీ కానీ ఎంపీ సీట్లు కేటాయించలేదు రాజకీయంగా ఇప్పటికీ గిరిజనులు ఎంతో నష్టపోయారని రిజర్వేషన్ స్థానాలలో తప్ప ఎక్కడ కూడా వారికి అవకాశం కల్పించలేదన్నారు కేంద్ర ప్రభుత్వం చేసే డిలిమిటేషన్ లో అందోల్ అసెంబ్లీ స్థానంతో పాటు నారాయణఖేడ్ నర్సాపూర్ స్థానాలను గిరిజనులకు కేటాయించాలని డిమాండ్ చేశారు ఇప్పటివరకు మంది పార్టీల జెండాలు మోయడానికి సరిపోయామని జనరల్ స్థానాలలో కార్పొరేషన్ చైర్మన్ కాని జెడ్పిటిసి కానీ, మండల పార్టీ అధ్యక్షులు జిల్లా పార్టీ అధ్యక్షులు,ఇతర ఏ అవకాశాలు కల్పించలేదన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ కోలా సుదర్శన్,గోపాల్ జాదవ్, దినేష్ నాయక్, అకేష్,బత్తిని సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాండు లు పాల్గొన్నారు



# పొగాకు రహిత యువతను మార్చుదాం

**విష్ణువర్ధన్ రెడ్డి పొగాకు జిల్లా నియంత్రణ విభాగము సూపర్వైజర్**

**(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

కొండాపూర్. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బస్టాండ్ పరిసర ప్రాంతాలనునందు గవర్నమెంట్ జూనియర్ కళాశాల నందు విద్యార్థులతో పొగాకు నియంత్రణపై ర్యాలీ న్నిర్వహించారు మరియు , సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించినారు. కొండాపూర్ బస్టాండ్ పరిసర ప్రాంతాలు నందు. మార్కెట్ నందు పొగాకు వాడకం ద్వారా కలిగే దుష్పర నామాలు గురించి అవగాహన కల్పించినరు. కస్తూర్బా. విద్యాసంస్థలు సందర్శించి విద్యార్థి విద్యార్థులకు శుక్రవారం పలు ఆరోగ్య అంశాలపై వివరించినారు.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు ముఖ్యంగా యువత మరి పొగాకు వాడకలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం 60 రోజులు టొబోకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 2.0 ప్రారంభించడం జరిగింది.ముఖ్యంగా యువతకు పొగాకు వాడకం దూరంగా ఉంచడం. పొగాకు రహిత గ్రామాలకు తీర్చిదిద్దడం పొగాకు రహిత విద్య సంస్థలు తీర్చిదిద్దడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నాము నేటి యువత పొగాకువస్తువులైన బీడీ సిగరెట్ జరదా గుట్కా పాన్ మసాలాలు సేవించి చిన్న వయసులోనే వివిధ రకాల క్యాన్సర్, గుండె జబ్బులు, ఊపిరితిత్తులు వ్యాధుల బారిన పడుతున్నారు. బహిరంగ ప్రదేశంలో పొగాకు తాగినప్పుడు వారి పిలిచిన పొగను ఇతను పీల్చడం ద్వారా ఇతరులు వ్యాధుల బారిన పడుతున్నారు.ముఖ్యంగా గమనించలి మానవ శరీరం నికోటిన్ అలవాటు పడి తర్వాత వ్యసనం గురై జీవితంలో ఎన్నో ఇబ్బందులు గురై అకాల మరణం సంభవిస్తున్నాయి ఆరోగ్యశాఖ వారు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము ముఖ్యంగా టెలిమానస్ 14416 ద్వారా కౌన్సిలింగ్ ఇస్తున్నాము అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్




సి డి క్లీనింగ్ నందు. బిపి, షుగర్, క్యాన్సర్ సంబంధించిన ప్రాథమిక పరీక్ష నిర్వహించి వాళ్లకు సలలుసూచనలు ఇవ్వడం జరుగుతుంది.ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి వివిధ సమస్యలతో ఒత్తిడికి లోనవుతున్నారు తర్వాత వివిధ వ్యసనాలకు గురై బానిసై కుటుంబాన్ని మరియు తన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు ప్రతి ఒక్కరు తన ఆరోగ్యం తన చేతిలోనే ఉన్న విషయాన్ని మర్చిపోయి వివిధ అలవాటు ద్వారా అనారోగ్య గురి కవద్దన్నారు ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరారు.పొగాకు ఉత్పత్తులను బహిరంగ ప్రదేశంలో సేవించినచో జరిమానా విధిస్తామని హెచ్చరించినారు.ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించి పొగాకు రహిత గ్రామాలకు తీర్చిదిద్దడం లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది. పోలీస్ సిబ్బంది. జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్. సుధీర్ విద్యార్థి విద్యార్థులు ఇతరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన జరిగితేనే మన హక్కులు మనకు దక్కుతాయి

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**

**(తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 22)**



బీసీ కులగణన జరిగితేనే మన హక్కులు మనకు దక్కుతాయని, కులమే రక్ష, కులమే బలం, కులమే రేపటి ఆశ అని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ బిడ్డ మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ అధ్యక్షుడు కావడంతోనే రాష్ట్రంలో బీసీ కులగణన సాధ్యమైందన్నారు. దాదాపు వందేళ్ల తర్వాత బీసీ కులగణన జరుగుతుందని, మనమెంతో మనకంతా రిజర్వేషన్లు రావాలంటే ఈ కులగణన జరగాల్సిందేనన్నారు. ఎస్సీ, ఎస్టీలు అంబేద్కర్ పుణ్యాన వారితో వారికంతా రిజర్వేషన్లు వచ్చాయని, కానీ పట్టుమని 8 శాతం కూడా లేని అగ్రవర్ణాలు 10 శాతం ఈడబ్ల్యూఎస్ పేరుతో రిజర్వేషన్లను పొందుతున్నారన్నారు. బీసీలు ఎవరికి వ్యతిరేకం కాదని, బీసీలకు రాజ్యాంగబద్ధమైన అధికారాలు లేవని, అదే విధంగా బీసీలకు రాజకీయ అండదండలు లేకపోవడం వల్లే అన్యాయం జరుగుతుందన్నారు. ఎప్పుడో వందేళ్ల కిందట 1931లో బ్రిటిష్ వారు జరిపిన కులగణనలో బీసీలు 54 శాతం ఉన్నట్లు తేలిందని, అప్పుడు 30-40 కులాలు మాత్రమే బీసీల లిస్టులో ఉండేవని, ఇప్పుడు దాదాపు 130 కులాలున్నాయన్నారు. దాదాపు జనాభాలో 60 శాతంకు పైగా బీసీలు ఉన్నారన్నారు. మనమేంతో..మనకంతా వాటా దక్కాలంటే బీసీ కులగణన జరిగితేనే మన రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత వస్తుందన్నారు.

# సంక్షేమ పథకాల పై సాంస్కృతిక సారథి కళాజాత

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 22)**

జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రమేల సత్పతి ఆదేశాల మేరకు సమాచార,పౌర సంబంధాలశాఖ అధికారి లక్ష్మణ్ కుమార్ పర్యవేక్షణలో సాంస్కృతిక సారథి కళాబృందం కొత్తపల్లి, నాగులమల్యాల,ఆసిఫ్ నగర్ గ్రామాలలో రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ, నిరుపేదలకు రెండువందల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పంపిణీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా కేవలం ఐదువందల రూపాయలకే సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్ పంపిణీ,మొదటి సంవత్సర కాలంలో 50వేలకు పైగా ఉద్యోగాల కల్పన,స్వయం సహాయక బృందాల ఏర్పాటు, డ్వాక్రా మహిళలకు చేయూత పథకం ద్వారా లబ్ధి, రెసిడెన్షియల్ స్కూల్స్ మెరుగుపరచడం, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు మొదలగు పతకాల పై సాంస్కృతిక సారథి కళాకారులు ఆట,పాటలతో ఉత్తేజపరిచారు కార్యక్రమంలో కొత్తపల్లి పురపాలక సంఘం కమిషనర్ వేణు మాధవ్ ,కొత్తపల్లి సీనియర్ నాయకులు పొన్నం సత్తన్న కార్యక్రమంలో సారథి కళాకారులు దుర్గ%శ్రీ%మురళి, ఓల్లలవాణి, పొద్దుపొడుపుశంకర్, పుల్లశ్రావణ్,గొల్లపల్లి శ్రీకాంత్ చారి, కైరితిరుపతిగౌడ్, సోనీ, సంధ్య,అర్చన,రాధా,ఉదయ ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.



# అదానీతో ఒప్పందం చేసుకోలేదు.. వైసీపీ ప్రభుత్వంపై వస్తున్న వార్తల్లో నిజం లేదు: వైసీపీ

**అదానీపై అమెరికాలో కేసు**

**గత ఏపీ ప్రభుత్వాధినేతకు రూ. 1,750 కోట్లు లంచంగా ఇచ్చారని ఆరోపణ**

**తమ ప్రభుత్వం సెకీతో ఒప్పందం చేసుకుందన్న వైసీపీ**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**




భారత్ లో సోలార్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించి దాదాపు రూ. 2,100 కోట్లు లంచంగా ఇచ్చారంటూ అదానీతో పాటు 8 మందిపై అమెరికాలో కేసు నమోదైన సంగతి తెలిసిందే. గత ఏపీ ప్రభుత్వాధినేతకు రూ. 1,750 కోట్లు లంచంగా ఇచ్చారని కేసులో పేర్కొన్నారు. దీనిపై వైసీపీ కేంద్ర కార్యాలయం అధికారికంగా స్పందించింది. విద్యుత్ కొనుగోలుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సెకీతో మాత్రమే వైసీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని... అదానీ గ్రూప్ తో ఏపీ డిస్కమ్ లు ఒప్పందాలు చేసుకోలేదని తెలిపింది. వైసీపీ ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని చెప్పింది.ఉచిత విద్యుత్ ను రైతులకు అందించాలనే లక్ష్యంతో 7 వేల మెగావాట్ల విద్యుత్ ను అత్యంత చౌకగా యూనిట్ కు రూ. 2.49 చొప్పున 2021 డిసెంబర్ 1న ఏపీ డిస్కమ్ లు ఒప్పందం చేసుకున్నాయని తెలిపింది. చంద్రబాబు అనాలోచిత విధానాలతో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాల వల్ల యూనిట్ ధర రూ. 5.10కి చేరిందని... ఇది డిస్కమ్ లపై తీవ్ర ప్రభావాన్ని చూపిందని చెప్పింది.ఈ సమస్యను పరిష్కరించేందుకు సోలార్ పార్క్ లను అభివృద్ధి చేయాలని 2020లో ప్రభుత్వం ప్రతిపాదించిందని తెలిపింది. అంతరాష్ట్ర విద్యుత్ ఛార్జీలను మినహాయించి యూనిట్ రూ. 2.49 చొప్పున విద్యుత్ సరఫరా చేసేందుకు సెకీ ప్రతిపాదించిందని... అదే ధరతో 25 ఏళ్ల పాటు 7 వేల మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసేందుకు సెకీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని వెల్లడించింది. దీని వల్ల ప్రభుత్వానికి ప్రతి ఏటా రూ. 3,700 కోట్ల మేర ఆదా అవుతుందని... 25 ఏళ్ల పాటు ఒప్పందం అమల్లో ఉండటం వల్ల రాష్ట్ర ఖజానాకు భారీగా ఆదా అవుతుందని తెలిపింది.

# నూతన భవనం ప్రారంభోత్సవానికి పులిమామిడి రాజును ముఖ్య అతిథిగా ఆహ్వానించిన ముదిరాజ్ సంఘం నాయకులు

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

సంగారెడ్డి మండలం, ఇస్మాల్ ఖాన్ పేట గ్రామం నందు నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం కందిగాని పాండీ 1 యొక్క నూతన భవన ప్రవేశము, సత్యనారాయణ స్వామివ్రతము మరియు ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించుటకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును ఆహ్వానించారు. తేది 25-11-2024 సోమవారం రోజున ఉదయం 10. 00 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించబడును కావున ముదిరాజ్ బంధువులందరూ సూచించిన సమయానికి తప్పక విచ్చేసి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరడం జరిగింది. ఇట్టి కార్య క్రమంలో అధ్యక్షులు వడిగపల్లి నాగరాజు, వడియపల్లి జనార్ధన్, వడియపల్లి ప్రభు, నీరుడి వెంకటేష్, యాదయ్య, సత్యనారాయణ, వడ్ల పుష్పమ్మ, శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొన్నారు.



# పార్లమెంట్లో మహిళా బిల్లును ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలి:

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఉస్తేల సృజన: ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని పార్లమెంట్ లో ఎలాంటి షరతులు లేకుండా 33% మహిళా బిల్లును తక్షణమే ఆమోదం తెలపాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన అన్నారు. శుక్రవారం సదాశివపేటలో మహిళా సమాఖ్య సంగారెడ్డి జిల్లా మూడవ జిల్లా మహాసభలను జిల్లా కార్యదర్శి ఆర్. లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేలా సృజన మాట్లాడుతూ రాష్ట్రంలో సమగ్ర సర్వేల పేరుతో మహిళలకు ప్రభుత్వం అన్యాయం చేస్తే ఊరుకునేది లేదన్నారు. జనగణన నియోజకవర్గాల పునర్విభజన అంశాలకు సంబంధం లేకుండా మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. మహిళలకు పని ప్రదేశాల్లో భద్రత కల్పించాలని లైంగిక వేధింపుల చట్టాలను పకడ్బందీగా అమలు పరచాలని కోరారు. పెంచిన నిత్యవసర వస్తువుల ధరలతో మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నిత్యావసరాల వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. మనువాద భావజాలం మహిళల మెడపై కత్తిలా వేలాడుతుందన్నారు. మహిళల స్వేచ్ఛ కోసం మహిళలంతా ఐక్యతతో ముందుకు సాగాలని 2023 రిజర్వేషన్ చట్టాన్ని సవరించి తక్షణ మహిళా రిజర్వేషన్ నామాలు తెచ్చేంత వరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు రుబీనా బేగం, సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్, నాయకులు బుజ్జమ్మ ,వినోద యాదమ్మ, శంకరప్ప, రమేష్ ,సాదికలి, ముస్తఫా తదితరులున్నారు.






# ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ తో సేవలు అందించాలి

**జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్లన్నీ ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలందించాలి.**

**ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలి**

**కార్పొరేట్ ప్రైవేట్ హాస్పటల్ ఫీజుల దోపిడీని అరికట్టాలి**

**ఖమ్మం ప్రభుత్వ ప్రధాన హాస్పటల్లో పి వై ఎల్ పి ఓ డబ్ల్యు బృందం సర్వే**

**నవంబర్ 22 తెలుగు వెలుగు ఖమ్మం**

ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తలపెట్టింది. అందులో భాగంగా శుక్రవారం పి ఓ డబ్ల్యు-పి వై ఎల్ బృందం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్స్ లో సర్వే చేసి పేషెంట్స్ తో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.దీనిపై హాస్పిటల్ ఆర్ఎంవో డాక్టర్ రాంబాబు, నర్సింగ్ సూపర్ వైజర్ ఇందిర కి సమస్యలను వివరించారు. ఇవన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్,పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోకినపల్లి లలిత ఆవుల మంగతాయి లు మాట్లాడుతూ.ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని,డయాగ్నొస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియా పై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని,ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు.అలానే ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఖాళీగా ఉన్న డాక్టర్స్ నర్సులు ల్యాబ్ టెక్నీషియన్ ఇతర సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని అన్ని రకాల మందులు సదుపాయం అన్ని రకాల టెస్టులు స్కానింగ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలోనే సౌకర్యం కల్పించాలని.జిల్లా ప్రధాన ప్రభుత్వ హాస్పిటల్లన్నీ ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలందించాలి.ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సర్వేలో పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు టీ ఝాన్సీ జిల్లా సహాయ కార్యదర్శి శోభ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు మామిడాల వెంకటేష్, గోకినపల్లి సరోజిని, గొడ్డేటి అశోక్ పాల్గొన్నారు.



# ప్రాథమిక శిక్షణ అనంతరం, పూర్తి స్థాయి కానిస్టేబుల్స్ గా జిల్లాలో రిపోర్ట్ చేసిన 361- సివిల్, 116-ఎఆర్ కానిస్టేబుల్స్ కు సంగారెడ్డి జిల్లా పోలీసు కుటుంబంలోనికి ఆహ్వానం పలుకుతూ, నియామక పత్రాలను అందజేసిన

**జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**

**(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలిపోలీసు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలి.విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం చూపిన, శాఖ పరమైన చార్యలుంటాయి. తొమ్మిది నెలల ప్రాథమిక శిక్షణను పూర్తి చేసుకొని, పూర్తి స్థాయి కానిస్టేబుల్స్ గా జిల్లాలో రిపోర్ట్ చేసిన 361-సివిల్, 116-ఎఆర్ కానిస్టేబుల్స్ (మొత్తం= 477) కు సంగారెడ్డి జిల్లా పోలీసు కుటుంబంలోనికి ఆహ్వానం పలుకుతూ.. నియామక పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపిఎస్ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. నేటితో పూర్తి స్థాయి కానిస్టేబుల్స్ విధులల్లో చేరుతున్న సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలని, పోలీసు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, అధికారులతోనూ, సహచర కానిస్టేబుల్స్ తో మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. క్రమ శిక్షణకు మారుపేరైన పోలీసు శాఖలో పూర్తి నిబద్ధతతో విధులు నిర్వహించి, సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఫిజికల్ గా, మానసికంగా ఫిట్ గా, ఉన్నప్పుడే ఎలాంటి సవాళ్లనైన ఎదుర్కొని నిల్లబడవచ్చు అని, ఈ ఫిట్నెస్ ను కాపడుకోవాలని అన్నారు. 9-నెలలుగా నేర్చుకున్న నూతన చట్టాల గురించి నిరంతరం పటనం చేస్తూ అన్ని చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ లో జాగ్రత్తగా ఉండాలని, ఏది అవసరం, ఏది అనవసరం అనేది గుర్తెరిగి నడుచుకోవాలని సూచించారు. మొదటి నుండే ఒక సిస్టమేటిక్ పద్ధతిలో ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ చేసుకోవాలన్నారు. సిబ్బంది అందరు తమకు కేటాయించిన హెడ్ క్వార్టర్ నందు అందుబాటులో ఉండాలని, అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. అధికారుల ఆదేశాలను పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్తరటివ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, ఆఫీసు సూపరింటెండెంట్స్ అశోక్, వెంకటేశం, మినిస్టీరియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రకృతిని ఆరాధించడమే వనభోజనాల ఉద్దేశం

**యాదవ బంధుమిత్రుల వనభోజనాల కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో**

**అఖిల భారత యాదవ మహాసభ నాయకులు**

తెలుగు వెలుగు ప్రతినిధి

ఈనెల 24వ తారీఖు ఆదివారం, యాదవ కురుమ బంధుమిత్రుల వన సమారాధన కార్యక్రమం చెరుకూరి మామిడి తోట ఖమ్మంలో జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య కురుమ మరియు జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయి అఖిలభారత యాదవ్ మహాసభ నాయకులు పాల్గొంటారని, కావున ఈ కార్యక్రమం లో ప్రతి కురుమ యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అఖిలభారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ముదిగొండ మండలంలో, తిరుమలాయపాలెం మండలంలో ప్రచార జాత నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పట్టణాలలో గ్రామాలలో నివసించే ప్రతి వ్యక్తి ఆధునిక నాగరికతకు అలవాటు పడి ప్రకృతిని ఆస్వాదించడం కరువైంది. అలాంటి ప్రకృతిని ఆరాధించడమే ఈ వనభోజనాల ప్రధాన ఉద్దేశమని, తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరూ సహపంక్తి భోజనాలు చేసి, ఒకరి క్షేమ సమాచారాలు మరొకరు అడిగి తెలుసుకుని బంధుత్వాన్ని పెంచుకొనడం జరుగుతుందని, గతంలో వనభోజనాల సందర్భంగా జరిపే యజ్ఞ యాగాదులు హెూమాల వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పచ్చగా ఉండేవని, ఆ సాంప్రదాయాన్ని మన యాదవు లే ప్రారంభించడం అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొదిల సతీష వాక దాని కోటేశ్వరరావు, తెల్లబోయిన రమణ, తోడేటి లింగరాజు కాసు మల్లేష్,దుప్పటి రవి కురుమ,వాకధాని కన్నయ్య,కొట్టే శ్రీనివాసరావు పోతురాజు పురుషోత్తం, బట్టు బసవయ్య చిలకల రామకృష్ణ ధనియాకుల సాయి, మేగడ శ్రీనివాసరావు తండ్రి పేరు కోటయ్య మీగడ నాగరాజు వట్టి నాగేశ్వరరావు,రాగం కోటేశ్వరరావు, కనక బండి శ్రీనివాసరావు, పుచ్చకాయల రామకృష్ణ పుచ్చకాయల అప్పారావు మరియు తదితరులు పాల్గొన్నారు.



## 18 వ మహాపడి పూజ మహెూత్సవంలో పాల్గొనాలని చింత ప్రభాకర్ కు ఆహ్వాన కరపత్రికను అందించిన బత్తుల అనిల్ గురు స్వామి....

( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట .)

సదాశివపేట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ఆలయ ప్రాంగణంలో24 తేదీ ఆదివారం సాయంత్రం 6:30 నిమిషాలకు బత్తుల అనిల్ గురుస్వామి నిర్వహించేటటువంటి 18వ మహా పడిపూజ మహెూత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొనాలని శుక్రవారం నాడు ఆయన నివాసగృహంలో బత్తుల అనిల్ గురు స్వామి వారి సన్నిధానం స్వాములు మర్యాద పూర్వకంగా కలిసి ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వాన పత్రికను అందజేసిఆహ్వానించడం జరిగింది. ఈ 18వ మహా పడిపూజ కార్యక్రమానికి వివిధ గ్రామాలలో మరియు మండలాలలో మరియు స్థానికంగా గాని, అయ్యప్ప మాలను ధరించినటువంటి గురుస్వాములు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని. ఇట్టి కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. అందుకు ఎమ్మెల్యే ఇట్టి ధార్మిక కార్యక్రమంలో తప్పకుండా హాజరైతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిమిశెట్టి వీరకుమార్ స్వామి. రవి గురు స్వామి. పృథ్వీరాజ్ గురుస్వామి. సాయి గురు స్వామి. అనిశెట్టి సుకుమార్. ఆటిపాముల శ్రీకాంత్. మండల పార్టీ అధ్యక్షుడు పెద్ద గొల్ల అంజన్న.మొదలగు వారు పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్. 24 నిర్వహించే పడిపూజ కార్యక్రమాన్ని కి ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను ఆహ్వానిస్తున్న అనిల్ గురు స్వామి వారి స్వాములు



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.

-ఎన్.శంకర్,మండల విద్యాధికారి,సదాశివపేట మండలం.

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )

ఈరోజు సదాశివపేట మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల(ఎస్సీ కాలనీ) పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రాథమిక పాఠశాల ఆత్మకూర్ నందు విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో వేడివేడి అన్నం,శుభ్రమైన కూరగాయలతో వండిన భోజనం మరియు వారానికి మూడుసార్లు విద్యార్థులకు గుడ్డును వడ్డించాలని,ఇదే విధంగా మండలంలో ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందించాలని మరియు భోజనం వడ్డించే సమయంలో ప్రతి రోజూ సంబంధింత ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.





# మద్దతు ధర అడిగిన పాపానికి రైతులకు, బేడీలు వేసిన ఘన చరిత్ర నీది నీ మామ ది

**బి ఆర్ ఎస్ ప్రభుత్వం, కెసిఆర్, హరీష్ రావు ల పైన రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి హాట్ కామెంట్స్**

తెలుగు వెలుగు ప్రతినిధి

నిరుపేదలకు బేడీలు వేసి జైళ్లకు పంపినోళ్ళకు రైతుల సమస్యలు ఏమి తెలుస్తాయి.ఖరీఫ్,రబీకి తేడా తెలియదు.నేను ఖమ్మం వస్తుంటే,కొంతమంది దుష్టశక్తులు రావడం బాధాకరం.మొన్నటి వరకు కుక్కిన పెనుల ఉన్నోళ్లు ఇప్పుడు బయటకు రావడం ఆకచర్యం.మీరు దోచుకున్న పీర్ల గుట్టలన్ని సాఫి చేశారు.ప్రజలను మభ్యపెట్టేందుకు చేపట్టే ప్రతిపక్ష పాత్ర ఇది కాదు.ప్రజల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో అభివృద్ధి తెలుసుకోండి.బిఆర్ఎస్ లీడర్లు ఇక్కడ తిడతారు.కేంద్రం లో బిజెపికి ఓటు వేస్తారు.ఆడవాళ్లు చాలా హ్యాపీగా ఉన్నారు.సస్యశ్యామలం గా ప్రజాపాలన నడుస్తోంది.సీఎం రేవంత్ ను కావాలని విమర్శిస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ లో 8 గంటలకు కొనుగోలు ఎందుకు పెట్టడం లేదని హరీష్ రావు ప్రశ్న జోక్.కమిషన్ భగీరథ కాలం అంతా ఏమైంది.మాజీ మంత్రి అభివృద్ధి చేశామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది.జైళ్లకు వెళ్లిన వారి ఇంటికి వెళ్లి పరామర్శించినామ్.ఎల్లకాలం పరిపాలన మాదే అనుకున్న వారు,మీసాలు మెలేసుకున్న వాళ్ళను ఇవ్వాళ రోడ్డుపై ఎవ్వరు గుర్తు పట్టడం లేదు.రాష్ట్రంపైన మీకు కమిట్ మెంట్ ఉంటే,సహకరించండి.పువ్వాడ ఏమి చేయలేదని మాట్లాడుతున్నాడు.నాతో రా ఏమి అభివృద్ధి జరిగిందో చూపిస్తా.కొన్ని స్కీమ్స్ అమలులో కొంత జాప్యం జరుగుతోంది.కానీ అమలు కాకుండా ఉండవు.అప్పులను తీర్చుకుంటూ, ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం.25 నుంచి పార్లమెంట్ సమావేశాలు జరగనున్నాయి.హర్యానా,మహారాష్ట్ర,జార ?ండ్ ఎన్నికలలో బిజీగా ఉన్నాను.జిల్లా అభివృద్ధిని ఎప్పుడు మరువను.జూలూరుపాడు లో నకిలీ విత్తనాలు తీసుకుని నష్టపోయిన రైతులకు రూ.6500 నకిలీ సీడ్స్ అన్నే వారిని దేశం నుంచి బహిష్కరించాలి.కొత్తగూడెం లో ఎయిర్ పోర్ట్ పెట్టడానికి సరిపడా వసతులు ఉన్నాయి.ముందుకు తీసుకెళ్తాం.ఎయిర్ పోర్ట్ కు స్థలం బ్రహ్మాండంగా గా ఉంది.అతి త్వరలో మంచి జరగనుంది.కార్గో ప్లయిన్స్ రైతులకు



ఎంతో ఉపయోకరంగా ఉంటాయి.రైతులు మామిడి తోటలు కొట్టేసి ఫామయిల్ తోటలు వేసుకుంటున్నారు.బెజవాడ వెళ్లేందుకు సులువవుతోంది.జిల్లాలో ఫారెస్ట్ అంతమైంది.జిల్లాలో వ్యవసాయ వసతులు ఉపయోగించి వైరా లో ఫార్మర్స్ లెర్నింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసుకున్నాం.దింతో నూతన వ్యవసాయ విధానాన్ని పెంచుకోగలుగుతున్నాం.కొత్తగూడెంలో ఉన్న రైల్వే భూమిని తీసుకోవడం జరిగింది.దీనికి ఎంపీ రఘురాం రెడ్డి చొరవ కూడా ఉందన్నారు.పార్లమెంట్ కు వెళ్ళగానే ఖమ్మం జిల్లాను మర్చిపోతారని అనుకున్నారు.నేను ఈజిల్లా అడబిడ్డను.నారక్తంలోనే ఈజిల్లాకు విడదీయరాని బంధం ఉంది.స్తంభాద్రి ఉత్సవాల్లో గుర్తింపు తెచ్చిన వ్యక్తులను సన్మానించుకుంటాం.పాలేరు నియోజకవర్గ లో మత్స్యకారులు కు అప్పటి ఉద్యోగులు ఎంతో కృషి చేశారు.మత్స్యకారులు ఫిషర్ ఫెస్టివల్ లో వారి సంస్కృతి సంప్రదాయాలు జరిపే విధంగా ప్రోగ్రాం ను నిర్వహిస్తాను.మంత్రి జూపల్లి కి పర్యాటక అభివృద్ధి దేవేలప్మెంట్ గూర్చి చెప్పాను.ఖమ్మం వచ్చిన బిఆర్ఎస్ నేతలు మేకపోతు గంబిర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత %ఎతీం% ప్రభుత్వం పైన, కెసిఆర్, హరీష్ రావు ల పైన ద్వజమెత్తారు,

## శ్రీనివాసమూర్తి పంతులకు గౌరవ డాక్టరేట్ పట్టా.

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశిపేట )

సదాశివపేట పట్టణమునకు చెందిన ప్రముఖ పురోహితులు శ్రీ లలితాంబిక జ్యోతిషాలయం, జ్యోతిష్య వాస్తు నిలయం స్థాపకులు దైవజ్ఞ, వాస్తు ప్రవీణ, కె శ్రీనివాసమూర్తి పంతులు గారికి ఢిల్లీలోని వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కమిషన్ వారు గౌరవ డాక్టరేట్ ను అందజేశారు, నవంబర్ 20వ తేదీ బుధవారం ఢిల్లీలోని ప్రధానమంత్రి సంగ్రహాలయములోని నెహ్రూ ఆడిటోరియం లో గౌరవ డాక్టరేట్ అందజేశారు, గత 20 సంవత్సరాలుగా జ్యోతిష్య వాస్తు శాస్త్రాలపై చేస్తున్న పరిశోధనకు గాను మరియు విశేష సేవా కార్యక్రమములు చే స్తున్నందుకు గాను ఈ గౌరవ డాక్టరేటును అందజేశారు, ఈ గౌరవ డాక్టరేటును ప్రముఖ బాలీవుడ్ నటుడు విందు ధారాసింగ్, మాజీ టిబిటన్ పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ ఆచార్య ఏషీ పుష్టాక్, సుప్రీంకోర్టు బార్ కౌన్సిల్ మాజీ సెక్రటరీ జనరల్ రోహిత్ పాండే, బుద్ధిష్ట్ మెంబర్ ఆఫ్ మైనార్టీ కమిషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రించ్చిన్ మా ల, ఎన్ఎండిసి సభ్యురాలు విశాఖ సైలని వీరి చేతులు మీదుగా గౌరవ డాక్టరేటును శ్రీనివాసమూర్తి అందుకోవడం జరిగింది, ఈ సందర్భంగా సదాశివపేటకు చెందిన ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు,పట్టణ ప్రముఖులు శ్రీనివాసు మూర్తి పంతులు గారికి అభినందనలు తెలిపినారు, గతంలో వివిధ సాంస్కృతిక సంస్థల ద్వారా జ్యోతిష్య వాస్తు శాస్త్ర రంగములలో వివిధ అవార్డులు అందుకోవటం జరిగినది, గత 20 సంవత్సరములుగా దైవజ్ఞ శ్రీ నివాస మూర్తి గారు జ్యోతిష్య వాస్తు శాస్త్రాల ద్వారా పురోహితునిగా మరియు ఆధ్యాత్మికవేత్తగా ప్రవచనాలు ఇస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు.




## నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను మరియు కార్యవర్గంని అభినందించిన కలెక్టర్ కలెక్టర్

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, నూతనంగా ఎన్నికైన కార్యవర్గం శుక్రవారం (22.11.2024) కలెక్టర్ ను క్యాంప్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను మరియు కార్యవర్గంని కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కార్యక్రమాలను, పథకాలను విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి.వైద్యనాథ్, కార్యదర్శి డాక్టర్.ఎస్.సంతోష్ కుమార్,అసోసియేట్ ప్రెసిడెంట్స్ సి.హెచ్.బలరాం, ఏ.శ్రీనివాస్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్స్ పర్వతాలు, డాక్టర్.జి. జితేందర్ రెడ్డి,.ఎం. వాణిలు,టి.సాయి బాబా, జెల్లా సుధాకర్,జాయింట్ సెక్రెటరీలు కె.రాజారెడ్డి, ఎండి.నజీర్ పాషా, డాక్టర్.పి. హేమలత,ట్రెజరర్ ప్రసాద్ ఏవిజీకే,ఆర్గనైజింగ్ సెక్రటరీలు డాక్టర్ కె.శిరీష, ఏ.ప్రవీణ్ చారి, పబ్లిసిటీ సెక్రటరీ కె.సురేష్,ఆఫీస్ సెక్రటరీ ఎం.కృష్ణమోహన్,కల్చరల్ సెక్రటరీలు బి.తుకారాం, సత్యనారాయణ,స్పోర్ట్స్ మరియు గేమ్స్ సెక్రటరీ వెంకటేశం, ఈసీ మెంబర్లు బి.హరికృష్ణ, హలావత్ అంజ్య, డాక్టర్.సి.యామిని, శ్రీమతి.ఎన్. కృష్ణవేణిలు పాల్గొన్నారు.





## ఫోన్లను రికవరీ చేసి ఇస్తున్న సదాశివపేట పోలీస్ బృందం

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

సదాశివపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఫోన్లు పోగొట్టుకున్న వారికి %జజు×=% పోర్టల్ ద్వారా సదాశివపేట పోలీసులు సుమరు 2 లక్షల విలువయిన 14 ఫోన్లు రికవరీ చేసి ఫోన్ యజమానులకు పట్టణ సీఐ మహేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఫోన్ యజమానులకు పిలిపించి వారికి ఇవ్వనైనది. ఫోన్ యజమానులు వారి ఫోన్లను వారికి రికవరీ చేసి ఇచ్చినందుకు సిఐ మహేష్ గౌడ్ గారికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది




## సింగూరు జలాలు జిల్లా ప్రజలకు సాగుకు త్రాగుకు ఇవ్వాలి.

**సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4 మహాసభలు జయప్రదం చేయండి.**

**ఎల్లారం గ్రామంలో ఇంటింటా ప్రచారయ ప్రజల నుండి విరాళాల సేకరణ**

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )

సింగూరు జలాలు జిల్లా ప్రజలకు సాగుకు త్రాగుకు ఇవ్వాలని, ఈ మండలంలో ఉన్న పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని , ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న. కష్టజీవుల తరఫున నికరంగా నిలబడుతున్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభలు జనవరి నెలలో నిర్వహిస్తున్నామని ఈ మహాసభల జయప్రదం కోసం అందరూ సహకరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి జయరాజ్ పిలుపునిచ్చారు. %జజూఎ% మహాసభలో జయప్రదం చేయాలని ఈరోజు సదాశివపేట మండలం ఎల్లారం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రజల దగ్గర నుండి విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఎం అని అన్నారు సింగూరు జలాల జిల్లా ప్రజల హక్కు, మనకు ఇవ్వకుండా ఇతర ప్రాంతాలకు తరలించడం దుర్మార్గమన్నారు. సదాశివపేట మండలానికి పక్కనున్న సింగూరు ప్రాజెక్టు నీళ్లను ఈ ప్రాంత వాసులకు సాగు కోసము త్రాగు కోసము ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనేకమంది రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఈ ప్రాంతంలో ఉంది అన్నారు. ఈ ప్రాంతంలో కొత్త పరిశ్రమలు వస్తున్న స్థానిక యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు సిపిఎం పార్టీ ఇప్పటికే ఈ జిల్లాలో రైతు కార్మిక కూలి ప్రజలు నిత్య సమస్యల పైన పోరాటాలు నిర్వహించింది . పాలకవర్గాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రజల తరఫున పోరాడుతున్న పార్టీ రాష్ట్ర మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మహాసభలన లో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని మహాసభల జయప్రదానికి ప్రజలందరూ విరివిరిగా విరాళాలు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం అడివయ్య సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ సిపిఎం నాయకులు పి అశోక్ రమేష్ గౌడ్ శ్రీనివాస్, మల్లేశం, ఎండి ఖయ్యూం, భూషణం, అనిల్, ఏసోబు, బసవరాజ్ బాలయ్య , మోహన్, బసప్ప, తదితరులు పాల్గొన్నారు





# ప్రజా పాలన కు ప్రజలకు దీవెన .

**ఆరు గ్యారెంటీ ల అమలు పై అద్భుత కళా ప్రదర్శన.**

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణలో ప్రజా పాలన ప్రారంభమై ఏడాది కావస్తుండడంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ల ఆదేశాల మేరకు, సమాచార పౌర సంబంధాల శాఖ-జిల్లా పౌర సంబంధాల అధికారి పర్యవేక్షణలో జరుగుతున్న తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల కళాయాత్ర లో భాగంగా ' ప్రజా విజయోత్సవాలు" జిల్లాలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. శుక్రవారం కంది మండలంలోని చెర్యాల, చిమ్నాపూర్ గ్రామాలతో పాటు కంది మండల కేంద్రంలో కళా యాత్ర విజయోత్సవ ప్రదర్శన పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ 'ఆట - పాట - మాట'ల ద్వారా ప్రజలకు వివరించారు. కళాకారుల పాటలు ప్రజల్ని ఎంతో ఆకట్టుకున్నాయి. సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారంటీల అమలు యొక్క అభివృద్ధి పథాన్ని వివరించడం జరిగింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రైతులకు రుణమాఫీ, యువ వికాసం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం పది లక్షలకు పెంపు వంటి తదితర పథకాలకు సంబంధించి పాటలు ఆలపించారు. కళాయాత్రలో డి.ఎల్.పి.ఒ,వి.అనిత ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం అనతికాలంలోనే ఎన్నో



అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. ఇంకా మిగిలిన పథకాల అమలు ఖచ్చితంగా చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక కళాకారుల పట్ల గౌరవంతో ఈ బాధ్యతను అప్పజెప్పిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పై కళాకారుల ప్రదర్శన అద్భుతమని కొనియాడారు. ఈ కళాయాత్రలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆయిదాల సునీల్, డి.రమేష్, ఎన్. దుర్గేష్, ఎస్.మల్లేష్, పి.సంధ్య, ఈ.వినేష్, బి.నవీన్, జి.శంకర్ పాల్గొని కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి మాజీ ఎంపిపి చేర్యాల ఆంజనేయులు, ప్రజాప్రతినిధులు ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖైరగూడ ఓసీపీలో బాయి బాట కార్యక్రమం

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 22**

గోలేటి : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటిలో సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు ఖైరి గూడ ఓసిపి లో బాయి బాట కార్య క్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు పేరము శ్రీనివాస్ అధ్యక్షతన సెంట్రల్ డెప్యూటీ జెనరల్ సెక్రెటరీ సంగెం ప్రకాష్ రావుతో కలిసి కార్మికుల సమస్యలను తెలుసుకొని అట్టి సమస్యలను తీర్చాలని కోరారు, అవి 1) ఏకరూప దుస్తులను కార్మికులందరికీ ఒకేసారి యివ్వాలని 2) %జ%2 టైపు క్వార్టర్స్ క్లరికల్ సిబ్బందికి యివ్వాలని 3) క్లారికల్ సిబ్బంది ని ఐ ఈ డి నంబర్స్ ప్రకారం నియమించాలని, అలాగే బస్సు సౌకర్యం మెరుగు పరచడానికి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది దానికి వారు సానుకూలంగా స్పందించారు, ఇట్టి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏరియా కార్యదర్శి మాధవ కృష్ణ మాసాడి, నారాయణ సెంట్రల్ నాయకుడు సంజీవ రెడ్డి, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి గుమాస ప్రభాకర్, బోయిన రాజేశం, మేకల స్వామి, సోగల వామన్, షిఫ్ట్ ఇంఛార్జి శ్రీకాంత్,అడే శ్రీనివాస్ అంబేద్కర్ కాంపెల్లి రమేష్, శివకుమార్, స్వామి పాల్గొన్నారు.



# యువతిని పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసిన వ్యక్తికి 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు 25000 రూపాయల జరిమానా

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 22**

వాంకిడి : యువతిని పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి ఆమెను అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు ఇరవై అయిదు వేల రూపాయల జరిమానా విధిస్తూ అసిఫాబాద్ జిల్లా ప్రిన్సిపాల్ అండ్ సెషన్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్ తీర్పు ఇచ్చారు. వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం అసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం తేజపూర్ గ్రామానికి చెందిన నగోషే వినేష్ అను వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఒక మహిళను గత 3 సంవత్సరాలుగా ప్రేమిస్తున్నానని చెప్పి, పెళ్లి చేసుకుంటానని చెప్పి, అనేక సార్లు శారీరకంగా లొంగదీసుకున్నాడు. ఆ అమ్మాయి కుటుంబ సభ్యులు పెళ్లి చేసుకోవాలని నాగోషే వినేష్ ని అడగగా అతను నిరాకరించెను. దానితో సదరు మహిళా వాంకిడి పోలీస్ స్టేషన్లో తేది: 20.11.2021 న ఫిర్యాదు చేయగా అప్పటి ఐవో సుధాకర్ నిందితుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా పి పి జగన్మోహన్రావు సాక్షులను హాజరు పరచగా, జడ్జి సాక్షులను విచారించగా నేరం చేసినట్లు రుజువు కావడంతో నిందితుడు నాగోశె వినేష్ కి 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు 25000 రూపాయలు జరిమాన విధిస్తూ జిల్లా జడ్జ్ తీర్పు ఇవ్వడం జరిగింది. కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత అసిఫాబాద్ డిఎస్పి కరుణాకర్ , వాంకిడి సిఐ సత్యనారాయన , ఎస్సై ప్రశాంత్ , కోర్టు అసిఫాబాద్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ మరియు కోర్ట్ సిబ్బంది పూల్ సింగ్ ని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు ఐపీఎస్ అభినందించారు.



# లోడ్ పెరిగిందంటూ డిటిఆర్ అని ట్రాన్స్‌ఫార్మర్ల భారం ఇంటి యజమాని పై వేస్తారా...?

**- బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు పొరెడ్డి బుచ్చిరెడ్డి**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**

పెరిగిన విద్యుత్ లోడ్‌ను సరిగ్గా నిర్వర్తించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే నాని బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి బుచ్చిరెడ్డి పేర్కొన్నారు లోడ్ పెరిగిందని కారణం చూపుతూ అపార్ట్‌మెంట్ , కాలనీ , బస్తీ వాసులపై భారం వేస్తామంటే సరైన పద్ధతి కాదనరు. మధ్యతరగతి కుటుంబాలపై ఇది భరించలేని భారమవుతుందనారు .కరెంట్ నిర్వహణ, సరఫరా చేతకాక ప్రజలను ఇబ్బంది పెట్టేలా ప్రభుత్వం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కావున ప్రభుత్వమే కొత్తగా అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేయాలి , విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు సంబంధిత విద్యుత్తు ట్రాన్స్కో అధికారులను కోరడం జరిగింది అని అన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక.

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 22)**

కరీంనగర్ క్రీడా పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 14 %ఢ% 17 అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటా రు. ఖమ్మం హన్మకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో బుధవారం జరిగిన పోటీల్లో దీపిక , రేవతి, వైశాలి , జష్ణవి విజేతలుగా నిలిచి లక్నో లో ఈ నెల 26 నుండి 30 వరకు జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు,ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలలో నెల్లి అనిహా శ్రీ కాంస్య పతకం సాధించి రాజ్ కొట్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు వీరిని జిల్లా కలెక్టర్ అభినందిస్తూ జాతీయ స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని సూచించారు జాతీయ స్థాయి పోటీలకు వెళ్లె పిల్లలని మరింత ఉత్తేజ పరిచేందుకు కలెక్టర్ లాగేజ్ బ్యాగ్ లు అందజేశారు. ఈ కార్యక్రమం లో డి వై ఎస్ ఓ శ్రీనివాస్ గౌడ్ ,అథ్లెటిక్ కోచ్ పవన్,స్విమ్మింగ్ కోచ్ చంద్రశేఖర్, ఇతర కోచ్ లు పాల్గొన్నారు..

# సుప్రీం కోర్ట్ సంచలన తీర్పు

**రాజీ కుదిరినా లైంగిక వేధింపుల కేసును కొట్టేయలేం: సుప్రీంకోర్టు**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

బాధితులు, నిందితుడు రాజీ కుదుర్చుకున్నప్పటికీ లైంగిక వేధింపుల కేసును రద్దు చేయలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నిందితుడికి అనుకూలంగా రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసింది. అతనిపై విచారణను కొనసాగించాలని సుప్రీం కోర్ట్ ఆదేశించింది. 2022లో ఓ టీచర్ పై మైనర్ బాలిక లైంగిక వేధింపుల కేసుపెట్టింది. ఆ తర్వాత వారిమధ్య రాజీ కుదరడం తో %ఖీ×=%ను హైకోర్టు రద్దు చేసింది. ఈ తీర్పును ఓ వ్యక్తి సుప్రీంలో సవాల్ చేశారు. ఈ కేసు విషయంలో సుప్రీం కోర్ట్ ఈ సంచలన తీర్పు ఇచ్చింది





# విద్యార్థి చేతి పై కిరోసితో మంటలు లేపుతున్న నరేష్,

**చదువుతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యం,ఎస్సై రాజేష్,**

**సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్,**

**తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్ నవంబర్ 22**

టేక్మాల్ : చదువుతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని ఎస్సై రాజేష్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో టేక్మాల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు ప్రభుత్వ మోడల్ స్కూల్ లో మహిళల రక్షణ- వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎస్ఐ రాజేష్, ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భరోసా కేంద్రం శ్రీలత, సౌమ్య, ప్రిన్సిపాల్ సాయిల్, భారతి, పోలీస్ సిబ్బంది రామకృష్ణారెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు,





# కులగణన ఆన్లైన్ ప్రక్రియను పర్యవేక్షించిన మండల ఆధికారులు

**మండలం స్పెషల్ అధికారి నూతన్ కుమార్ ఎంపీడీవో సత్తయ్య**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి నవంబర్ 22**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక రాజకీయ విద్యా ఉపాధి మరియు కుల సర్వే వివరాలను ఆన్లైన్లో పొందుపరిచే ప్రక్రియను పర్యవేక్షించిన మండల స్పెషల్ ఆఫీసర్ నూతన్ కుమార్ మరియు ఎంపీడీవో సత్తయ్య మరియు ఎంపీఓ లు అలాగే పంచాయతీ కార్య దర్శులు కంప్యూటర్ ఆపరేటర్లు ఈ ప్రక్రియలో భాగస్వాములు అయ్యారు మండలంలో ఇప్పటివరకు పదకొండు వేల కుటుంబాల వివరాలు సేకరించడం జరిగింది. వాటిని ఆన్లైన్లో పొందుపరిచే ప్రక్రియ ప్రారంభించడం జరిగింది మండల పరిషత్ అధికారులు తెలిపారు





# రాబోయే లోకల్ ఎన్నికలకు బిజెపి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

**నారాయణఖేడ్ నియోజకవర్గ క్రియాశీల సభ్యత్వ నమోదు ఇన్చార్జి రవిశంకర్..**

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం బూత్ స్థాయి వరకు బిజెపి నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని నారాయణఖేడ్ నియోజకవర్గ బిజెపి సభ్యత్వ నమోదు ఇన్చార్జ్ రవిశంకర్ అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ తో పాటు పలువురికి క్రియాశీల సభ్యత్వ పత్రాలను ఆయన అందజేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.. బూత్ స్థాయి వరకు కార్యకర్తలు బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించడంతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రజనీకాంత్ పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్.. ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్.. నాయకులు కృష్ణ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు...



# వేధింపులకు గురౌవుతున్న మహిళలు మౌనం వీడి షీటీంకు ఫిర్యాదు చేయండి.

**- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపీఎస్.**

**( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 22)**

మహిళలు ఎక్కడ్కైన ల్కైంగిక వేధింపులకు గురౌవుతుంటే మౌనం పాటించకుండా ధ్కైర్యంగా షీ టీంకు ఫిర్యాదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ మహిళలు, విధ్యార్థిని లకు పిలుపునిచ్చారు. వివిధ ప్రదేశాల్లో మహిళలు ఏవిధమైన ల్కైంగిక వేధింపులకు గురౌవుతున్నారు. తక్షణమే సదరు బాధిత మహిళలు స్పందించాల్సిన తీరుపై మహిళలకు అవగాహన కల్పించేందుకుగాను తెలంగాణ మహిళ రక్షణ విభాగం నూతనంగా రూపొందించిన వాల్‌పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మహిళలు బాలికల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని అలాగే మహిళలపై ల్కైంగిక దాడులకు పాల్పడిన పట్లకూడా పోలీసులు కఠినంగా వ్యవహరిస్తోందని ప్రధానంగా మహిళలు, బాలికలు, అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా వుండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని, ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని, మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని, మరెక్కడైనా ల్కైంగిక వేధింపులకు గురౌవుతున్న అలాగే ర్యాగింగ్ ముగుగులో విధ్యార్థినులు సైతం వేధింపులకు గురౌవుతున్న మహిళలు, విధ్యార్థినులు, బాలికలు మౌనంతో వుండిపోకుండా, ధ్కైర్యంగా స్థానిక షీ టీం బృందాన్ని సంప్రదించాలని, మహిళల భద్రత కోసమే షీ టీం లేదా డయల్ 100 సమాచారం ఇవ్వాలిందిగా పోలీస్ కమిషనర్ మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి జితేందర్ రెడ్డి, వరంగల్ షీ టీం ఇన్స్‌స్పెక్టర్ సుజాతతో పాటు షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.



# పత్తి పంట దిగుబడి రాక ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలుగు వెలుగు**
**నవంబర్ 22 ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా**

పత్తి పంట దిగుబడి రాక.. ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జైనూర్ ఎస్సై సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామానికి చెందిన రైతు డక్రే రాందాస్ తనకున్న 2 ఎకరాల్లో పత్తి పత్తి సాగు చేశాడు. పత్తి పంట సరిగ్గా పండక పోవడంతో వేరే కౌలు భూమి తీసుకొని పంట వెద్దమంటే డబ్బులు లేకపోవడంతో, ఇటు వేసిన పత్తి పంట సరిగా పండక పోవడంతో మనస్థాపం చెంది గురువారం సాయంత్రం గ్రామ శివారులోని రోడ్డు పక్కన పురుగు మందు తాగి స్పృహ కోల్పోయి పడి ఉండడంతో అతని భార్య శకుంతలతొ పాటు ఆమె మరిది దేవిదాస్ మరియు అల్లుడు కలసి రాందాస్ ను వెంటనే ఉట్నూరు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో శుక్రవారం మృతుడి భార్య శకుంతల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు జైనూర్ ఎస్సై సాగర్ తెలిపారు.



# సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పారదర్శకంగా నిర్వహించాలి .

**జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య రాజకీయ, కుల సర్వే 91.31% పూర్తి**

**2,04,624 కుటుంబాలకు సర్వే చేయడం జరిగింది .**

**కలెక్టరేట్ కార్యాలయం నుండి సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పై సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్, నవంబర్ 22:(తెలుగు వెలుగు ప్రతినిధి),**

శుక్రవారం సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ నిర్వహణపై సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్స్, మండల అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక ఆర్థిక రాజకీయ విద్య కుటుంబ సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించామని, తుది దశకు చేరుకుందని డేటా ఎంట్రీ నిర్వహణలో సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ నిర్వహించడం జరిగిందని, చెప్పారు. డేటా ఎంట్రీ నిర్వహించేటప్పుడు కోడింగ్ విధానం పరిశీలించుకోవాలని, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు 91.31% సర్వే పూర్తయిందని తెలిపారు. డేటా ఎంట్రీ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదించాల్సిన అవసరం ఉందని అన్నారు. మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీ ఓస్ పటిష్ట ప్రణాళికల ద్వారా డేటా ఎంట్రీ నిర్వహణకు సహకరించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ డేటా ఎంట్రీ నిర్వహణకు గాను 369 కంప్యూటర్ ఆపరేటర్లను నియమించుకొని త్వరితగతిన నమోదు ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు, పిల్లల సంక్షేమానికే 'శుక్రవారం సభ'

**3 నెలలకోసారి వైద్యపరీక్షలు తప్పనిసరి**

**బిజిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 22)**

మహిళలు, పిల్లల సంక్షేమానికే శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని, వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడమే శుక్రవారం సభ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వీణవంక మండలం ఎలబాక గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి మహిళ అంగన్వాడీ కేంద్రానికి వచ్చి అనారోగ్యం బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన ఆహార నియమాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ సభకు వస్తే సంక్షేమ పథకాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందించే వైద్య పరీక్షల పట్ల అవగాహన పెరుగుతుందని అన్నారు. కుటుంబం గురించి ఆలోచించే మహిళలు ముందుగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ల పై అవగాహన పెంచుకోవాలని.. ప్రతి మంగళ, గురువారం ఆరోగ్య మహిళ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో 55 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. ప్రతి మహిళ మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇవే వైద్య పరీక్షలు ప్రైవేటు ఆసుపత్రుల్లో చేస్తే రూ. 40 వేల నుంచి రూ. 50 వేల ఖర్చు అవుతుందన్నారు. అనారోగ్యం బారిన పడితే ఆర్ఎంపీల సిఫారసుతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి నష్టపోకుండా.. సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలన్నారు. ఆరోగ్యశ్రీ కింద రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందించే వీలు ఉందని.. ఎందుకోసం సుమారు 50కి పైగా ప్రైవేట్ నెట్వర్క్ హాస్పిటల్స్ ఉన్నాయని.. తప్పనిసరి అయితే ప్రభుత్వ వైద్యులే ఈ ఆసుపత్రులకు రెఫర్ చేస్తారని వివరించారు. గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైద్య సిబ్బందికి అభినందన.. ఎలబాక లో 13 ఏళ్ల దాటిన వారు 720 మంది ఉండగా.. ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద 520 మందికి వైద్య పరీక్షలు చేయడంపై సిబ్బందిని అభినందించారు. ముగ్గురికి క్యాన్సర్ సోకినట్లు పరీక్షల్లో తేలిందని సిబ్బంది పేర్కొన్నారు. ప్రాథమిక దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే చికిత్సతో



నయమవుతుందని, వారి ఆరోగ్య పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు 23 మంది ప్రసవాలు జరగగా.. అందులో 19 ప్రభుత్వాసుపత్రుల్లోనే చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల దత్తతకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి డైనింగ్ హాల్ పరిశీలించారు. కిచెన్ గార్డెన్ తో పాటు విటమిన్ గార్డెన్ విద్యార్థులతో ఏర్పాటు చేయించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సిడిపిఓ సుగుణ, మండల ప్రత్యేక అధికారి కొమురయ్య, డిప్యూటీ డీఎంహెచ్ వో చందు, డీఆర్డీఓ పీడీ సునీత, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీధర్, సబ్ సెంటర్ వైద్యాధికారి ప్రిసిల్లా పాల్గొన్నారు.

# చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన

**కరీంనగర్ కమీషనర్ అభిషేక్ మొహంత.**

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 22**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చిగురుమామిడి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సందర్శించారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించాబడిన విధుల గురించి తెలుసుకున్నారు. వివిధ నేరాల్లో పట్టుబడి పోలీసు స్టేషన్ ఆధీనంలో ఉన్న వాహనాల గురించి అడిగి, వాటిని తొలగించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ గ్రూపులుగా ఏర్పడి, సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచేసినా మరియు ప్రజల తరుచూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు తెరవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన



పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా పి.డి.ఎస్. బియ్యం, పేకాట ఆడేవారిని గుర్తించి పట్టుకోవడం వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వామి, చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ఎస్సై రాజేష్ లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మృతి చెందిన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా**

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట్ మండల కేంద్రంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ పుల్లేర యాదగిరి మృతి చెందిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు ఆపద్బాంధవుడు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం గ్రామస్తుల చే అందజేయించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ల రఘు గౌడ్ మాజీ సర్పంచ్ వెంకటయ్య మాజీ ఉప సర్పంచ్ నిమ్మల నరసింహులు పెద్ద కృష్ణ కర్ర సాయిలు నిమ్మల కిష్టయ్య నర్రా అశోక్ మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శంకర్‌పల్లిలో చేతులు, తల లేని గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**శంకర్‌పల్లి: నవంబర్ 22 తెలుగు వెలుగు**

చేతులు తల లేని గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ ఆదర్శ పాఠశాల పక్కన గల ఓ సంపులో శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని చేతులు, తలలేని మృతదేహం లభ్యమైందని తెలిపారు. మృతదేహం గుర్తు పట్టనట్టుగా, నీటిలో బాగా తడిచి ఉంది. జీన్స్ ప్యాంటు బెల్ట్ ధరించి, బూట్లు వేసుకుని ఉన్నాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని సీఐ పేర్కొన్నారు. క్రైమ్ ఎస్ఐ సత్యనారాయణ, కానిస్టేబుల్ సిబ్బంది ఉన్నారు.



# డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ, ఎస్టీఎఫ్‌తో సంయుక్త ఆపరేషన్,

**ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, నకిలీ డ్రగ్ రాకెట్‌ను ఛేదించింది**

**హైదరాబాద్. తెలుగు వెలుగు ప్రతినిధి**

డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ, ఎస్టీఎఫ్‌తో సంయుక్త ఆపరేషన్‌లో, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, నకిలీ డ్రగ్ రాకెట్‌ను ఛేదించింది ఈ రాకెట్‌లో నకిలీ యాంటీబయాటిక్ మాత్రల రవాణా జరిగింది ఉత్తరప్రదేశ్ నుండి తెలంగాణకు కొరియర్ల ద్వారా. నార్కోటిక్ డ్రగ్స్, ఈ దాడిలో ఫెంటానిల్ ట్రాన్స్‌డెర్మల్ ప్యాచ్‌లను కూడా స్వాధీనం చేసుకున్నారు. గాండ్ల రాములు అనే వ్యక్తి పలు నకిలీ డ్రగ్స్ కేసుల్లో నిందితుడు ఉత్తరప్రదేశ్ నుండి తెలంగాణకు నకిలీ యాంటీబయాటిక్స్‌ను రాష్ట్రం రవాణా చేసింది ఆంధ్రాలోని ప్రొద్దుటూరు నివాసి మునిశేఖర్ సహకారంతో నకిలీ యాంటీబయాటిక్స్ విలువ రూ. ఉమ్మడిగా రూ. 6.91 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నవంబర్ 22న నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా పట్టుబడ్డాడు.










# మెదక్ పట్టణంలో సమగ్ర సర్వే డేటా ఎంట్రీ పరిశీలించిన ఆర్డీవో రమాదేవి

**మెదక్, నవంబర్ 22:(తెలుగు వెలుగు ప్రతినిధి),**

శుక్రవారం మెదక్ పట్టణంలో సిద్ధార్థ హై స్కూల్, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరుగుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియను ఆర్డీవో రమాదేవి పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ డేటా ఎంట్రీ ఆపరేటర్లు తప్పుడు లేకుండా ఆన్లైన్ ఎంట్రీ నిర్వహించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజల వివరాలు గోప్యంగా ఉంచాలని అన్నారు.డేటా ఎంట్రీ నమోదులు తప్పులు జరుగుతే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# నంబాల ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ప్రాథమిక సమస్యలు

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**
**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 22**

నంబాల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నీటి సమస్య మరియు పాఠశాలలోని వివిధ సమస్యలు డిసిసి అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావుకి విన్నవించగా వారు ఇట్టి సమస్యని కలెక్టర్ కి వెంటనే పరిష్కరించాలని సూచించడం జరిగింది. అందుకు అనుగుణంగా శు క్రవారం రోజు డి.ఇ పాఠశాలను సందర్శించి పాఠశాలలో నెలకొన్న ప్రాథమిక సమస్యలను, నీటి కొరతను వెంటనే పరిష్కరిస్తాము అని తెలియజేశారు. వారి వెంట మాజీ సర్పంచ్ లు కొవ్వూరి శ్రీనివాస్, రత్నం వెంకటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, గ్రామ పెద్దలు సిద్ధెంకి సత్తన్న, సుబ్బారావు, కుందరపు నగేష్, సులువ శంకర్, మార్మ్కఖం రాజేష్, బక్క ఆనంద్, సాగర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# సమర్థంగా కేంద్రప్రభుత్వ పథకాల వినియోగం

## కలెక్టరేట్‌లో దిశ సమావేశంలో కోటిరెడ్డి సూచన

**నల్లగొండ,నవంబర్22తెలుగు వెలుగు:**

కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను సమర్థవంతంగా వినియోగించు కోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూచించారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కేంద్ర విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశానికి స్థానిక ఎంపీ రఘువీర్ రెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా పేదరిక నిర్మూలన, ఉపాధి అవకాశాల పెంపు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. కేంద్ర పథకాల అమలుకు సంబంధించి తన ఎంపీ అనుభవాలను సభ్యులతో పంచుకుంటూ, వాటిని ఎఫెక్టివ్‌గా అమలు చేయడంపై దృష్టి సారించాలని సూచించారు.కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతీ జిల్లాలో దిశ కమిటీలను ఏర్పాటు చేసి, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణకు అవసరమైన సమన్వయం అందిస్తోందని మంత్రి తెలిపారు. తుమ్మల నాగేశ్వర్ రావుతో కలిసి నల్లగొండ జిల్లాలో అమలవుతున్న పథకాలపై సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు నేనావత్ బాలు నాయక్, వేముల వీరేశం, మందుల సామేల్, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# ముగిసిన రాష్ట్రపతి పర్యటన

## బేగంపేటలో గవర్నర్ తదితరుల వీడ్కోలు

**హైదరాబాద్,నవంబర్22తెలుగు వెలుగు:**

భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము రెండు రోజుల హైదరాబాద్ పర్యటన ముగిసింది. రెండురోజులపాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్రపతి తిరిగి రాజధాని ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మా, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి తదితరులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.





# ప్రజాసేవలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్:

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు,నాయకులు,సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతులు అందజేశారు.ఆయా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు..



# ఇన్ఫార్మర్ నెపంతో అన్నదమ్ముల దారుణ హత్య

## ములుగు జిల్లాలో మావోయిస్టుల ఘాతుకం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ములుగు జిల్లా మరోసారి ఉలిక్కిపడింది. ఇన్ ఫార్మర్ల నెపంతో మావోయిస్టులు ఇద్దరు అన్నదమ్ములను దారుణ హత్య చేశారు. వాళ్లిద్దరినీ గొడ్డళ్లతో నరికి చంపడంతో పాటు సీపీఐ మావోయిస్టు పార్టీ వెంకటాపురం%-% వాజేండు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరున లేఖ కూడా రిలీజ్ చేశారు.ములుగు జిల్లాలో మావోయిస్టులు రెచ్చిపోయారు. ఇన్‌ఫార్మర్‌ల పేరుతో అన్నదమ్ములను నరికి చంపారు. అన్నదమ్ములు ఇద్దరినీ దారుణంగా హతమార్చడంతో ములుగు జిల్లాలో ఒక్కసారిగా భీకర వాతావరణం నెలకొంది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ములుగు జిల్లా వాజేడు మండలంలోని పెనుగోలు కాలనీలో ఉంటున్న ఉయిక రమేశ్ పేరూరు పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తుండేవాడు. అతని తమ్ముడు ఉయిక అర్జున్ స్థానికంగా పశువులను మేపుకుంటూ ఉండేవాడు. కాగా ఉయిక అర్జున్ కొద్దిరోజులుగా ఇన్ ఫార్మర్ గా మారి పోలీసులకు సమాచారం చేర వేస్తున్నట్లు మావోయిస్టులు అనుమానించారు. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి కొంతమంది మావోయిస్టులు గ్రామంలోకి చొరబడి ఉయిక రమేష్ తో పాటు ఉయిక అర్జున్ ను వేట గొడ్డళ్లతో దారుణంగా హత్య చేశారు. దీంతో ములుగు జిల్లాలో కలకలం చెల రేగింది. విషయం తెలుసుకున్న పోలీసు వర్గాల్లో కూడా అలజడి మొదలైంది. అన్నదమ్ములను హత్య చేసిన అనంతరం భారత కమ్యూనిస్ట్ మావోయిస్ట్ పార్టీ వెంకటాపురం వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరున లేఖ కూడా రిలీజ్ చేశారు. దాని సారాంశం ప్రకారం.. ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన ఉయికె అర్జున్ గ్రామంలో ఉంటూ పోలీస్ ఇన్ ఫార్మర్ గా మారాడు. అతను వాజేడు మండలంలో ఉంటున్నాడు.అతను షికారు పేరుతో చేపల వేటతో పాటు పశువులను మేపే పేరుతో అడవికి వెళ్లి అంతా తిరిగేవాడు. అక్కడ మావోయిస్టుల దళం మకాంలు, కదలికలు గమనించి స్థానిక పోలీసులకు సమాచారం ఇస్తున్నట్టు మావోయిస్టు పార్టీ నేతలకు అనుమానం కలిగింది. దీంతో పద్ధతి మార్చుకోవాల్సిందిగా చెప్పినా వినడం లేదని పేర్కొంటూ.. అదే కారణంతో ఉయికె అర్జున్ ను ఖతం చేస్తున్నాం అంటూ లేఖలో పేర్కొన్నారు. ఉయికె అర్జున్ ను హతమార్చేందుకు మావోయిస్టులు అతడిని తీసుకెళ్లగా.. అడ్డుకునేందుకు వెళ్లిన అన్న రమేష్ ను కూడా మావోలు గొడ్డలి వేటుతో హత మార్చారని స్థానికులు చెబుతున్నారు. కాగా ఇద్దరు అన్నదమ్ముల హత్యతో ములుగు జిల్లా మరోసారి ఉలిక్కిపడగా.. పోలీసులు అలర్ట్ అయ్యారు. గ్రామంలో పోలీసులు మోహరించి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. స్థానికులు ఎవరూ భయాందోళనకు గురి కావొద్దని సూచిస్తున్నారు. కాగా జిల్లాలో కొద్దిరోజులుగా మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందగా.. ఇప్పటికే నిఘా పెంచారు. అయినా గురువారం అర్ధ రాత్రి అన్న దమ్ముల హత్య జరగడంతో రాష్ట్రంలో మావోయిస్టులు మరోసారి ఉనికి చాటుకున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఈ ఘటనపై వివరాలు సేకరిస్తున్నారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని ప్రజలకు సూచిస్తున్నారు.



# ప్రతి విద్యార్థికి శాస్త్రీయ వైఖరిని పెంపొందించే విధంగా గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, నవంబర్ 22:(తెలుగు వెలుగు ప్రతినిధి),**

శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం పై సంబంధిత ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంతో ముందుకు పోవాలని, గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విద్య పునాది గట్టిగా ఉంటే ముందు స్థాయి తరగతులలో ఉద్యోగార్ధనలో సమర్థురాలుగా వారి ఎంచుకున్న రంగంలో నిష్ణాతులవుతారన్నారు. ప్రతి టీచరు క్రియేటివ్ గా ఆలోచించి పిల్లలకు వివిధ సబ్జెక్టులలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే దృఢ సంకల్పంతో ప్రతి ఉపాధ్యాయుడు అంకుటిత దీక్షతో పనిచేయాలని చెప్పారు. ఇందుకోసం గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం ముందుకు తీసుకు వచ్చామని ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో పాఠ్యాంశం యొక్క సారాంశం ను అర్థమయ్యే రీతిలో బట్టి యుజన్లో కాకుండా శాస్త్రవేత్తలు కనుగొన్న సూత్రాలను ఉద్దేశించి గ్రౌండ్ లెవెల్ లో వారితో చేయించాలన్నారు. తద్వారా విద్యార్థినీ విద్యార్థులు అర్థం చేసుకుని రాబోవు రోజుల్లో శాస్త్రీయ దృక్పథం కలిగిన , విజ్ఞానం విద్యార్థులుగా తయారవుతారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు మార్కులతోనే సరిపెట్టుకోకుండా నైపుణ్యాలతో కలిగిన విద్యను అందించాలని చెప్పారు గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమాన్ని 20 అంశాలతో రూపొందించామని చెప్పారు. అనేక అంశాలు విద్యార్థి భవిష్యత్తును నిర్ణయిస్తాయి. ఇది విద్య, పుస్తకాలు మరియు పాఠ్యాంశాల గురించి మాత్రమే కాదు. కానీ, విద్య యొక్క వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో అనేక అంశాలు పరిగణలోకి వస్తాయని చెప్పారు.సైద్ధాంతిక మరియు పాఠ్యాంశాల ఆధారిత విద్య కాకుండా, అనేక అంశాలు విద్యార్థి యొక్క మొత్తం వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయడంలో సహాయపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంఈఓ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# మేడ్చల్ జిల్లా గ్రంధాలయముల సంస్థ చైర్మన్ ను ఘనంగా సన్మానించిన

## మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**


శివంపేట మండలకాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసారపు శ్రీనివాస్ గౌడ్, కాముని నాగేష్ మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా శాల్వతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఈసారపు శివశంకర్ గౌడ్, కంచన్పల్లి నవీన్ కుమార్ గౌడ్, కొత్తపల్లి పవన్ కుమార్ గౌడ్, కురిచేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కాగజ్‌నగర్ జ్యోతిభాపూలె గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**
**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 22**

కొమురంభీం జిల్లా కాగజ్‌నగర్ మండలం చిన్న రాస్పల్లి గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలను శుక్రవారం కలెక్టర్ వెంకటేష్ దోత్రే, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు, విద్యార్థుల హాజరు, వంటశాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మంచి పౌష్టికహారం అందించాలని, వంట పాత్రలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.



## ఆల్విన్ కాలనీలో సీసీ రోడ్డును పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ఎల్లమ్మ చెరువు వద్ద ప్రధాన రహదారిలో నిర్మాణ పనులు పూర్తయిన నూతన సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. అలాగే పెండింగ్ ఉన్న రోడ్ల నిర్మాణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, రాజీ రెడ్డి, పోశెట్టి గౌడ్, వాలి నాగేశ్వరరావు, ఏ.ఇ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## షంషీగూడ లో హెచ్.కె జి ఎన్ చికెన్ సెంటర్ ను ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అల్విన్ కాలనీ డివిజన్ లోని శంషిగుడా లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎచ్.కె.జి.ఎన్ చికెన్ షాప్ ను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శివరాజ్ గౌడ్, ధాతి రమేష్, పోశెట్టిగౌడ్, పి.సూరిబాబు, ఎం.సంగారెడ్డి, షాప్ యజమాని మహమ్మద్ యాదులు, ఎం.శ్రీనివాస్, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.



## ఫతేనగర్ లో వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బోయిన్ పల్లి ఓల్డ్ ఎయిర్పోర్ట్ తెలంగాణ గార్డెన్స్ లో ఫతేనగర్ మాజీ కార్పొరేటర్ కృష్ణ గౌడ్ సోదరుడు ముద్దపురం సత్యనారాయణ గౌడ్ కుమారుడు భార్గవ్, కోడలు శ్రీజ రిసెప్షన్ వేడుకలో వారి ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అభినందించి కలకాలం ఆనందంగా ఉండాలని ఆశీర్వదించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి దరిచేరేలా కృషి చేయండి... సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని వారి స్వగృహంలో కూకట్పల్లి నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హరి వర్ధన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలు అందరికి చేరేవిధంగా చూస్తు, పార్టీ పటిష్ట పర్చి రానున్న ఎన్నికలలో మంచి ఫలితాలు రాబట్టలని దిశనిర్దేశం చేశారు.



# జర్నలిస్టు మద్దయ్య పై దాడి చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి..

### డిసిపి,ఎసిపి లను ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రభుత్వ భూ అక్రమణల పై వార్త కధనాలు రాసిన సినియర్ జర్నలిస్టు మద్దయ్య పై దాడి చెసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకొవాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య డిసిపి,ఎసిపి లను ఆదేశించారు.జర్నలిస్టు మద్దయ్య పై జరిగిన దాడి విషయం దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,దాడికి గురైన జర్నలిస్టు మద్దయ్య,మాలమహానాడు నేత బొట్టు నర్సింగ్ రావు లు డిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు పోన్ లో వివరించారు.వెంటనే స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య పేట్ బషిరాబాద్ డిసిపి కోటిరెడ్డి,మేడ్చల్ ఎసిపి లకు పోన్ చెసి సంఘటనపై ఆరా తీసి నిందితులపై బిఎన్.ఎస్,ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల చట్టం కింద కేసు నమోదు చేసినందున విచారణను త్వరగా పూర్తి చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వెంటనే స్పందించిన చైర్మన్ కు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,జర్నలిస్టు మద్దయ్య లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ సైబారబాద్ కమిషనరేట్ పరిధిలోని దుండిగల్ పొలీస్ స్టేషను పరిధిలో ప్రభుత్వ భూములను,చెరువును అక్రమించి వెంచర్ చెస్తున్న త్రిపుర ల్యాండ్ మార్క్ నిర్మాణ సంస్థ అక్రమాలు భూకబ్జాలపై వార్తలు రాసిన జర్నలిస్టు మద్దయ్య పై పధకం ప్రకారం సాముహిక దాడిచేసిన దుండగులైన సుధాకర్ తదితరులను తక్షణమే అరెస్టు చేయాలన్నారు.బాచుపల్లి మండలం బౌరంపేటలోని డి.పోచంపల్లి లోని సర్వే నెంబర్181,282,184,187,188,199 లో ఎఫ్.టి.ఎల్ భూమిని అక్రమించి వెంచర్ నిర్మాణం చెస్తున్నారన్నారన్నారు.ఈ భూ అక్రమలపై వరుస కధనాల రాయడంతో స్పందించిన తహసీల్దారు,నీటి పారుదల శాఖ అధికారుల విచారణకు వెళ్ళిన సమయంలో వార్త సేకరణకు ఇతర జర్నలిస్టు లతో కలిసి వెళ్ళిన జర్నలిస్టు మద్దయ్య పై ఒక్కసారిగా త్రిపుర ల్యాండ్ మార్క్ నిర్మాణ సంస్థ యం.డి.సుధాకర్ అదేశాలతో పది మంది దుండగులు బాల్ రెడ్డి,భూపాల్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,చిన్నారెడ్డి,వెంకట్ తదితర దుండగుల ముఠా సాముహిక దాడి చేసి గాయపర్చారన్నారు. నిందితులపై దుండిగల్ పోలీసులు బిఎన్ ఎస్,ఎస్సీ,ఎస్టి అత్యచారాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసినందున పోలీసులు విచారణ పూర్తి చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూములు చెరువులను అక్రమణలపై



రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా కొరడ జులిపిస్తున్న నేపధ్యంలో ప్రజా శ్రేయస్సు ప్రభుత్వ భూములను కాపాడెందుక వార్తలు రాసిన జర్నలిస్టు మద్దయ్య కు రక్షణ కల్పించాలన్నారు..

## ఘనంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దళిత రత్న అవార్డు గ్రహీత మేకల మైఖేల్ కుమారుడు వివాహం...

### హాజరై దంపతులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దళిత రత్న అవార్డు గ్రహీత మేకల మైఖేల్ కుమారుడు రవితేజ విద్యల వివాహం ఘనంగా జరిగింది. ఈ వివాహానికి మాజీ కేంద్ర మంత్రివర్యులు సర్వే సత్యనారాయణ మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ సునీత మహేందర్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి లక్ష్మీనారాయణ, రేష్మ ,ప్రవీణ్ కుమార్ ఫణీంద్ర కుమార్, నజీర్ భాయ్ అక్బర్ శివ చౌదరి నితిన్, బండి సుధా,పొన్నం రజిత, మనీ మనీ రాణి, సుభాష్ గౌడ్, కిట్టు, సంధ్య, పులి శివ, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ నాయకులు కిరణ్ కుమార్ తల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తీవ్ర అనారోగ్యంతో అమోర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు కిరణ్ కుమార్ తల్లి విజయను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరామర్శించారు. కో ఆర్డినేటర్ సతీష్ అరోరా ,మూసపేట్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, అమోర్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ రెడ్డిని పేషంట్ ఆరోగ్య పరిస్థితి గూర్చి అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్స అందజేయాలని కోరారు.



## నిత్యం ప్రజా సేవలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు,ప్రజలు,నాయకులు,అభిమానులు,కార్యకర్తలు,సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వాన పత్రికలు అందజేయగా సానుకూలంగా స్పందించారు..





## ఆదివారం రోజు 24 న భట్రాజు సంఘం కార్తీకమాస వనభోజన వేడుకలు:

**తెలుగు వెలుగు ప్రతినిధి**


కార్తీకమాసం పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,కుత్బుల్లాపూర్ భట్రాజ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 24 ఆదివారం రోజున 21వ వార్షిక కార్తిక మాస వనభోజన మహోత్సవ వేడుకలు గాజులరామారం డివిజన్ పరిధి నల్లగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో (సూపర్ మాక్స్ (టోపాజ్) కంపెనీ వెనుకాల,జీడిమెట్ల బస్ డిపో దగ్గర) నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం మేడ్చల్ జిల్లా,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు,తంగేళ్ల రాధాకృష్ణ భట్ లు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల కుల బంధువులు పెద్ద సంఖ్యలో ఈ వనసమారాధన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ ప్రముఖులతో పాటు,ఆ సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు హాజరవుతారని తెలిపారు.కుటుంబ,వివాహ పరిచయ వేదికతో పాటు మెరిట్ సాధించిన పేద విద్యార్థులకు స్కాలర్షిప్ ల పంపిణీ కార్యక్రమం,పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంస్కృతిక కార్యదర్శి చక్రలారా రేవతినంద్,మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లోలబట్టు కృష్ణం రాజు,సరికొండ పాపరాజు,యువజన అధ్యక్ష,కార్యదర్శులు శ్యామ్ ప్రసాద్ రాజు,కరుణాకర్ రాజు లు,లక్ష్మణ్ రాజు,వీణవీరం రాజు,శేషం రాజు,జనార్దన్ రాజు,శివాజీ రాజు,శ్రీనివాస్ రాజు,కృష్ణం రాజు,దురేందర్ రాజు,కూరపాటి శ్రీ రామరాజు తదితరులు పాల్గొన్నారు..




## కూకట్పల్లి పాత శివాలయంలో పూజలు చేసిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్పల్లి గ్రామంలోని పాత శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివయ్యకు అభిషేకం చేశారు. భక్తులతో కలిసి స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.



# ఆదానీతో ఒప్పందాలు రద్దు చేసుకోవాలి

**కాంగ్రెస్ డబుల్ స్టాండర్డ్ విధానాలు వీడాలి**

**ఒప్పందాలు రద్దు చేసుకునేలా రాహుల్ చర్య తీసుకోవాలి**

**మీడియా సమావేశంలో కెటిఆర్ డిమాండ్**

హైదరాబాద్,నవంబర్22తెలుగు వెలుగు:

పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఒకలా, గల్లీలో మరోలా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అదానీ విషయంలో కాంగ్రెస్ పార్టీ నేతలంతా రెండు నాలుకల ధోరణితో ఉన్నారని కేటీఆర్ మండిపడ్డారు. అదానీతో తెలంగాణ సర్కార్ చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. అదానీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలపై తెలంగాణ బీజేపీ వైఖరి ఏంటో చెప్పాలి?. అదానీ వ్యవహారంతో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనని మరోసారి రుజువైంది. అదానీతో దేశానికి నష్టమైతే తెలంగాణకు నష్టం కాదా?. దీనిపై రాహుల్ గాంధీ జవాబు చెప్పాలన్నారు. అదానీ అవినీతిపరుడైతే సీఎం రేవంత్ రెడ్డి నీతిపరుడు ఎలా అవుతాడో రాహుల్ గాంధీ చెప్పాలని అన్నారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే అదానీతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయించాలి. కెన్యా లాంటి చిన్న దేశాలే రద్దు చేసుకున్నప్పుడు రేవంత్ ఎందుకు రద్దు చేసుకోరు?. అదానీతో ఒప్పందాలపై పునరాలోచన చేయాలని ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి సైతం అన్నారు. ఈ అంశంలో షర్మిల సూచనలను ముఖ్యమంత్రి తీసుకోవాలి. మహారాష్ట్ర వెళ్లి అదానీని గజదొంగ అన్న రేవంత్.. తెలంగాణలో మాత్రం గజమాల వేస్తున్నారు. స్కిల్ యూనివర్శిటీకి రూ.100 కోట్లు తీసుకోవడం తప్పా?.. కాదా?. కోహినూరు హోటల్లో మంత్రి పొంగులేటి, అదానీ రహస్య సమావేశమైన మాట వాస్తవం. ఆయనతో రేవంత్ సర్కార్ రద్దు ఒప్పందాలు చేసుకోవటం లేదు?. అదానీ వేల కోట్ల రూపాయల ఒప్పందాలపై రోజూ విమర్శించే రాహుల్ దీనికి సమాధానం చెప్పాలి. రాహుల్‌కి తెలిసే రేవంత్ రెడ్డి విరాళం తీసుకున్నారా?. జాతీయ పార్టీకి ఢిల్లీలో ఒక నీతి ఉంటే గల్లీలో మరొక నీతి ఉంది. బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ అయితే కాంగ్రెస్ డబుల్ స్టాండర్డ్ పార్టీనా?.అని ప్రశ్నలు కురించారు. కేసీఆర్ హయాంలో ఎంత ప్రయత్నం చేసినా తెలంగాణలో అదానీకి అవకాశం ఇవ్వలేదు. ఆయనతో మేము ఫొటోలు దిగిన మాట వాస్తవం. అంతే మర్యాదగా బయటకు పంపించాం. రేవంత్ మాత్రం అదానీకి ఎర్ర తివాచీ పరచి స్వాగతం పలికారు. అదానీతో చేసుకున్న రూ.12,400 కోట్ల ఒప్పందాలను వెంటనే రద్దు చేసుకోవాలి. బడే బాయ్ మోదీ ఆదేశాలను చోటా బాయ్ రేవంత్ అమలు చేశారు. తెలంగాణలో అదానీ వ్యాపార సామ్రాజ్య ఏర్పాటుకు ముఖ్యమంత్రి సహకారం అందిస్తున్నారు. అదానీ వ్యవహారంతో భారతదేశ ప్రతిష్ఠ మసకబారింది. ఈ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలి. రామన్నపేటలో అదానీ సిమెంట్ పరిశ్రమ వద్దని ఆందోళన చేసినా రేవంత్ పట్టించుకోలేదని అంటూ ధ్వజమెత్తారు.



# సిఎం రేవంత్‌తో జేఏ ఏరియల్ మూర్ భేటీ

హైదరాబాద్,నవంబర్22తెలుగు వెలుగు:

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సౌత్ కరోలినా హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్ జేఏ ఏరియల్ మూర్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిపై చర్చించారు.



# ప్రజాపాలనలో మలుపు తిరిగిన యువత భవిత

**ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు**

**నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు**

**ప్రకటన విడుదల చేసిన సిఎం కార్యాలయం**

హైదరాబాద్,నవంబర్22తెలుగు వెలుగు:

కాంగ్రెస్ ప్రజా పాలనపై తెలంగాణ సీఎంవో నోట్ విడుదల చేసింది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసిందని పేర్కొంది. ప్రజా పాలనలో తెలంగాణ యువత భవిత మలుపు తిరిగిందని, తొలి ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాల మేళా నిర్వహించిందని తెలిపింది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసిందని పేర్కొంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటి ఏడాదిలోనే 53 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టింది. గడిచిన పదేండ్లలో ఉద్యోగాల భర్తీ లేక విసిగి వేసారిన నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు తెచ్చింది.అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేపట్టారు. అప్పటివరకు పెండింగ్ లో ఉన్న పరీక్షలు, ఫలితాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం తొలిగించిందని తెలిపింది. పదేండ్లుగా ఉద్యోగాల భర్తీ లేనందున యువత నష్టపోకుండా టీజీపీఎస్సీ నియామకాలకు వయో పరిమితిని సడలించింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రద్దయినవి.. వాయిదా పడ్డవి.. పెండింగ్ లో పెట్టిన ఫలితాలన్నింటినీ విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందించింది. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వార్షిక జాబ్ క్యాలెండర్ ను ప్రకటించింది. క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిరంతర పక్రియగా నిర్వహించే వినూత్న విధానాన్ని అమల్లోకి తెచ్చింది. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలో ఒకేసారి డీఎస్సీ వేసి 7857 టీచర్ పోస్టులు భర్తీ చేస్తే? కొత్త ప్రభుత్వం కేవలం పది నెలల వ్యవధిలోనే 11062 పోస్టులతో మెగా డీఎస్సీ 2024 నిర్వహించింది. జులైలో పరీక్షలు నిర్వహించి, రికార్డు వేగంతో సెప్టెంబర్ 30వ తేదీన ఫలితాలను వెల్లడించింది. ఎంపికైన అభ్యర్థులకు దసరా పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందించారు. వీరిలో 10006 మంది ఉద్యోగాల్లో చేరారు. రెసిడెన్షియల్ సొసైటీల పరిధిలో టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులన్నీ కలిపి.. కొత్త ప్రభుత్వం 8,304 మందికి నియామక పత్రాలను అందించింది. పేపర్ లీకేజీతో గందరగోళంగా మారిన గ్రూప్ 1 పరీక్షను కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసింది. 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. షెడ్యూలు ప్రకారం నవంబర్ లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసింది. టీజీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్‌ల ద్వారా ఈ ఏడాదిలో 3,393 ఉద్యోగ నియామకాలు చేపట్టింది. ఇరిగేషన్ విభాగంలో 687 మంది ఏఈఈలకు, రవాణా శాఖ పరిధిలో 96 మంది ఏఎంవీఐలకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్వయంగా నియామక పత్రాలు అందించారు.? గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన గ్రూప్ 4 తుది ఫలితాలను టీజీపీఎస్సీ వెల్లడించింది. మొత్తం 8143 మంది ఎంపికైన అభ్యర్థులకు ప్రజా ప్రభుత్వం తొలి విజయోత్సవాల సందర్భంగా నియామక పత్రాలు అందించనుంది.? పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా కానిస్టేబుల్ పోస్టుల నియామకాలకు ఉన్న అడ్డంకులన్నింటీనీ ప్రభుత్వం అధిగమించింది. ఎంపికైన 16067 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించింది. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు అధ్వర్యంలో 7094 మంది స్టాఫ్ నర్స్ ల నియామకాలు విజయవంతంగా పూర్తి చేసింది. వీరిలో 6956 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చింది.ల? ఇటీవలే 1,284 ల్యాబ్ టెక్నిషియన్, 2,050 నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్ నర్స్) పోస్టులు, 633 ఫార్మసిస్ట్ (గ్రేడ్ 2) పోస్టుల భర్తీ నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. మొత్తం 5378 పోస్టుల నియామకాలు వివిధ దశల్లో ఉన్నాయని నోట్ లో పేర్కొంది.

# త్వరలో ఆర్టీసీలో 7వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

**ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు వెల్లడి**

అమరావతి,నవంబర్22తెలుగు వెలుగు:

ఆంధ్రప్రదేశ్ రోడ్డు ట్రాన్స్ పోర్టు కార్పొరేషన్ (ఏపీఎస్ఆర్టీసీ)లో భారీగా ఉద్యోగాల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఏపీఎస్ ఆర్టీసీలో 7 వేల ఉద్యోగాలకు పైగా భర్తీకి త్వరలో చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు తాజాగా తెలిపారు. ఆర్టీసీ నెల్లూరు జోనల్ ఛైర్మన్‌గా సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి నవంబరు 21న బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఉద్యోగాల భర్తీపై సమాచారాన్ని వెల్లడించారు. అలాగే పర్యావరణానికి అనుకూలంగా ఉండేలా విద్యుత్తు బస్సులు కొనుగోలు చేయనున్నామని వెల్లడించారు. అందిన సమచారాం మేరకు ఆర్టీసీలో మొత్తం 7,545 పోస్టులు భర్తీ చేసేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఆర్టీసీలో ఉన్న ఖాళీలపై వివరాలను ప్రభుత్వానికి సమర్పించింది. 18 కేటగిరిల్లో 7,545 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు నివేదికలో వెల్లడించింది. నియామక ప్రక్రియ త్వరలోనే ప్రారంభంకానుంది.కేటగిరీల వారీగా ఖాళీల వివరాలు చూస్తే.. డ్రైవర్ పోస్టులు 3,673, కండక్టర్ పోస్టులు 1,813, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 656, అసిస్టెంట్ మెకానిక్, శ్రామిక్ పోస్టులు 579, ట్రాఫిక్ సూపర్ వైజర్ ట్రైనీ పోస్టులు 207, మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీ పోస్టులు 179, డిప్యూటీ సూపరింటెండెంట్ పోస్టులు 280 వరకు ఉన్నాయి. కాగా రైల్వేలో అసిస్టెంట్ లోకో పైలట్ నియామక రాత పరీక్ష అడ్మిట్‌కార్డులను రైల్వే శాఖ తాజాగా విడుదల చేసింది. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ నంబర్, యూజర్ పాస్‌వర్డ్ లేదా పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి అడ్మిట్‌కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ పరీక్షలు నవంబర్ 25, 26, 27, 28, 29 తేదీల్లో దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించనున్నారు. వివిధ రైల్వే జోన్లలో మొత్తం 18,799 అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టులను ఈ ప్రకటన ద్వారా భర్తీ చేయనున్నారు. మొత్తం పోస్టుల్లో సికింద్రాబాద్ రైల్వే జోన్‌లో 2,528 వరకు ఉన్నాయి. ఫస్ట్ స్టేజ్ సీబీటీ-1, సెకండ్ స్టేజ్ సీబీటీ-2, కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ద్వారా తుది ఎంపిక ఉంటుంది.

# అటానమస్ కాలేజీల వెనక అక్రమ దందా

తెలుగు వెలుగు ప్రతినిధి

ఇటీవలి కాలం వరకు ఇంజనీరింగ్ కళాశాలకు యూజీసీ స్వయం ప్రతిపత్తి హోదా దక్కితే ఘనంగా చెప్పుకొనేవారు. అయితే, జేఎన్‌టీయూహెచ్ పరిధిలో ఇప్పుడా హోదాలేని కళాశాలలను వేళ్లపై లెక్కపెట్టొచ్చు. ప్రస్తుతం దాని పరిధిలో ఉన్న విద్యా సంస్థల్లోని 62 శాతం ఇంజినీరింగ్ కళాశాలలకు అటానమస్ హోదా ఉండటం గమనార్హం. అందులో సగం వరకు గత మూడేళ్ల కాలంలోనే సాధించాయి. వీటికి నో అ÷-జబెక్షన్ సర్టిఫికేట్ (ఎన్‌వోసీ)ను, తుది అనుమతి పత్రాల జారీ క్రతువులో రూ.కోట్లు చేతులు మారాయనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. స్వయం ప్రతిపత్తి కళాశాలలకు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి డిమాండ్ ఉండటంతో కళాశాలలు గత మూడేళ్లలో స్వయంప్రతిపత్తి హోదా కోసం యూజీసీకి పెద్ద ఎత్తున్న దరఖాస్తులు చేసుకున్నాయి. కళాశాలల్ని అటానమస్‌గా ఎదిగేలా ప్రోత్సహించే లక్ష్యంతో యూజీసీ న్యాక్ గ్రేడ్, ఎన్‌బీఏ గుర్తింపు తదితర పలు అంశాలకు సంబంధించి పాయింట్లను తగ్గించింది. గతంలో అటానమస్ రావాలంటే న్యాక్ 'ఏ', ఆపై గ్రేడ్ ఉండాల్సి వచ్చేంది. దాన్ని యూజీసీ బీ గ్రేడ్‌కు కుదించడంతో ఇంజినీరింగ్ కళాశాలలు పోటాపోటీగా దరఖాస్తు చేసుకున్నాయి. ఈ డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని... ఆ సమయంలో జేఎన్‌టీయూహెచ్‌లో అత్యున్నత హోదాలో ఉన్న ఒకరు సొమ్ము చేసుకున్నారన్న ఆరోపణలున్నాయి. ఎన్‌వోసీ, కన్ఫర్‌మెంట్ ఇచ్చేందుకు ఒక్కో కళాశాల నుంచి రూ.18 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం. హైదరాబాద్ నగర శివారులోని ఓ కళాశాల సంబంధిత మొత్తాన్ని ముట్టజెప్పని కారణంగా... దాని బోర్డ్ ఆఫ్ స్టడీస్(బీవోఎస్) తదితర కమిటీల నియామక పక్రియను నెలలపాటు పెండింగ్‌లో పెట్టినట్లు సమాచారం. ఈ విషయం గత ప్రభుత్వంలోని ఓ నేత దృష్టికి వెళ్లినా ఆయన సైతం ఏమీ చేయలేకపోయారని, దాంతో ఆ కళాశాల సంబంధిత మొత్తాన్ని ముట్టజెప్పినట్లు తెలిసింది. ప్రస్తుతం జేఎన్‌టీయూహెచ్ పరిధిలో 137 ఇంజినీరింగ్ కళాశాలలు ఉండగా... వాటిల్లో 85కిపైగా కళాశాలలకు యూజీసీ అటానమస్ హోదా ఉన్నవే. అందులో గత మూడేళ్లలో ఇచ్చినవే 40 వరకు ఉండటం గమనార్హం. పైకి చూస్తే అన్ని కళాశాలలకు న్యాక్ గ్రేడ్ ఉందని, నిబంధనల ప్రకారమే ఎన్‌వోసీ, కన్ఫర్‌మెంట్ ఇచ్చినట్లుగా కనిపిస్తుంది. కానీ, విద్యార్థులు నాసిరకం కళాశాలలుగా చెప్పుకొనే వాటికి సైతం అటానమస్ హోదా దక్కడం గమనార్హం. యూజీసీ మాత్రం కళాశాల యాజమాన్యం పంపిన వివరాలు, సంబంధిత వర్సిటీ ఎన్‌వోసీ ఆధారంగా అటానమస్ ఇస్తూ వస్తోంది. అటానమస్ అనుమతితోపాటు సీట్ల పెంపు, కొత్త సీట్లు తదితర అంశాలకు సంబంధించి ఇష్టారాజ్యంగా ఎన్‌వోసీలు ఇవ్వడాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. వీటిపై విచారణ జరిపించాలని భావిస్తోంది. త్వరలోనే విచారణ కమిటీ వస్తుందని ఇటీవల జేఎన్‌టీయూహెచ్‌లో జరిగిన సమావేశంలో ఇన్‌ఛార్జి వీసీ, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం చెప్పినట్లు తెలిసింది. గతంలో కొన్ని కళాశాలలకు ఎన్‌వోసీలు మంజూరు చేయగా... ఇప్పుడు వాటిలోని ఆరేడు కళాశాలలకు తుది అనుమతి ఇవ్వడానికి ఆయన నిరాకరించినట్లు సమాచారం. నాసిరకం కాలేజీలకు స్వయంప్రతిపత్తి ఇస్తే నాణ్యత తగ్గిపోతుందని ఆయన భావిస్తున్నారు. మరోవైపు వచ్చే విద్యా సంవత్సరానికి(2025-26) కళాశాలలకు అనుమతులపై ఏఐసీటీఈ నోటిఫికేషన్ జారీ చేయడంతో అప్రమత్తమైన ప్రభుత్వం తమ ఆమోదం లేకుండా ఎన్‌వోసీలు జారీ చేయరాదని అన్ని వర్సిటీలకు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఈ వర్సిటీ ఇచ్చే ఎన్‌వోసీలు, అనుమతులు, అనుబంధ గుర్తింపు తదితర అంశాలపై సీఎం కార్యాలయం స్వయంగా పర్యవేక్షిస్తుండటం గమనార్హం. పలు వివరాలను పంపాలని వర్సిటీ అధికారులను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నట్లు సమాచారం.




# రేవంత్ రెడ్డి తలకాయ లేని ముఖ్యమంత్రి

**అబద్దాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటైనది**

**గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాయి**

**తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్, రేవంత్ క్షమాపణ చెప్పాలి**

**మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలంటున్న రైతులు**

**రైతులందరూ కళ్లల్లో నీళ్లు పెట్టుకుని బాధపడుతున్నారు**

**మార్పు మార్పు అని ఊదరగొట్టింది కాంగ్రెస్ పార్టీ**

**ఏం మార్పు వచ్చింది? .. అన్ని పథకాలు బంద్**

**మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్,నవంబర్22తెలుగు వెలుగు:

హైదరాబాద్‌కు మూడు దిక్కుల సముద్రం ఉందని చెప్పిన తలకాయ లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడడం.. అబద్దాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటు అయిపోయిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాసి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి. కరోనా కష్టకాలంలో కూడా మంత్రుల ఎమ్మెల్యేల జీతాలు బందు పెట్టి రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. రూ. 15000 రైతుబంధు ఇస్తామని చెప్పి ఉన్న రూ. 10000 కూడా ఎగ్గొట్టిండు రేవంత్ రెడ్డి. ఇది ఏంటి అని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం. ప్రతిపక్షాల గొంతు నొక్కడం వంటివి చేస్తున్నాడు. ఇగురం లేనోడు వ్యవసాయం చేస్తే వడ్లు వాగులో గడ్డి గాళ్ళలో కొట్టుకుపోయింది అంట. ఈ రేవంత్ రెడ్డి పాలన ఇట్లనే ఉన్నది. అందుకే నువ్వు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అదానీ గురించి ఢిల్లీ కాంగ్రెస్ ఒక మాట గల్లీ కాంగ్రెస్ ఒక్క మాట. రాహుల్ గాంధీ ఏమో అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాడు. అదానీ నుండి రూ. 100 కోట్ల చెక్కు తీసుకున్న రేవంత్ రెడ్డిని ఏం చేయాలో రాహుల్ గాంధీ చెప్పాలి. అంతర్గత ఒప్పందాలతో కాంగ్రెస్ పార్టీ డ్రామాలు చేస్తున్నది. కేసీఆర్ ఉన్నప్పుడు అదానీ అనేవాడు తెలంగాణకు రాగలిగాడా? ఒక రూపాయి అయినా తెలంగాణలో పెట్టుబడి పెట్టగలిగాడా? అవినీతి ఆరోపణలతో అమెరికాలో అదానీని అరెస్టు చేయాలని చూస్తున్నారు. అలాంటి అదానీతో లోపాయికారీ ఒప్పందం చేసుకుంది రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఖమ్మం మార్కెట్ యార్డులో వెళ్ళినప్పుడు రైతులందరూ కళ్ళల్లో నీళ్లు పెట్టుకుని బాధపడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. మళ్లీ కేసీఆర్ సార్ ప్రభుత్వమే రావాలి అని ఖమ్మం రైతులు చెప్తున్నారని ఆయన పేర్కొన్నారు. మార్పు మార్పు అని ఊదరగొట్టింది కాంగ్రెస్ పార్టీ. ఏం మార్పు వచ్చింది? రైతుబంధు, బతుకమ్మ చీరలు, గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్, దళిత బంధు, గొర్రె పిల్లల పంపిణీ, బీసీ బంధు.. ఇలా అన్నీ బంద్ అయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటి హామీ మహిళలకు రూ. 2500 ఇస్తామని గ్యారెంటీ ఇచ్చారు. భట్టి విక్రమార్క ఇంటింటికి బాండ్ పేపర్ మీద రాసి హామీ ఇచ్చాడు. ఒక్కొక్క మహిళకు రూ. 27500 కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది ఈ 11 నెలల్లో. మహిళల ఓట్లు దండుకొని మోసం చేశారు. కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అని మోసం చేశారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా అమలు చేశారు. కళ్యాణ లక్ష్మి ఎన్నికల్లో హామీ ఇవ్వకుండా అమలు చేసి చూపించాడు కేసీఆర్. లక్ష రూపాయలు ఆడబిడ్డ పెళ్లికి అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. గత 11 నెలల్లో తెలంగాణలో 6 లక్షల పెళ్లిళ్లు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఆరు లక్షల తులాల బంగారం బాకీ పడింది. బస్సు తప్ప అంత తుస్సే. బస్సు సర్వీసులు తగ్గించి ఆడబిడ్డలను ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు మండిపడ్డారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని దేవుని మీద ఒట్టు పెట్టి మోసం చేసిండు రేవంత్ రెడ్డి. ఏ ముఖ్యమంత్రి అయినా దేవుడి మీద ఒట్టు పెట్టి మాట తప్పుతారా? పాలకులు పాపం చేస్తే ప్రజలకు నష్టం జరుగుతుందని అయ్యగారు చెప్తే నేను దేవాలయాలకు వెళ్లాను. రేవంత్ రెడ్డి పంద్రాగస్టులోపు రుణమాఫీ చేస్తానని ఒట్టు పెట్టి మోసం చేశాడని పాపపరిహారం చేశాను.అయితే తిట్లు లేదంటే దేవుని మీద ఓట్లు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఒక రైతుకైనా సన్నరకం వడ్లకు బోనస్ వచ్చిందా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అడిగారు. సకాలంలో మిల్లులు అనుసంధానం చేయకపోవడం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, గన్నీ బ్యాగులు ఇవ్వకపోవడం వల్ల ధాన్యం దళారుల పాలైందని హరీశ్‌రావు తెలిపారు. శంకర్, రమాదేవి అనే రైతులు 8 ఎకరాల్లో పత్తి పండిస్తే, కనీసం 5 క్వింటాళ్ల పంట కూడా రాలేదని, వచ్చిన దానికి కూడా మద్దతు ధర ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2021లో రూ.11,000కు పత్తి కొనుగోలు చేయడం జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు సగానికి సగం పత్తి ధర పడిపోయింది? ఇది దళారుల దోపిడీ వల్లే. రూ.7,520 మద్దతు ధరను పత్తి రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.



# ఢిల్లీలో కొనసాగుతున్న వాయు కాలుష్యం

## వర్క్ ఫ్రమ్ హోమ్‌లో ఉద్యోగులు

**న్యూఢిల్లీ,నవంబర్22తెలుగు వెలుగు:**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రతలు 11.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. దీంతో రాజధాని ప్రాంతాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 373తో చాలా పేలవమైన కేటగిరీలో నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. నగరంలోని మొత్తం 38 మానిటరింగ్ స్టేషన్లలో తొమ్మిదింటిలో ఏక్యూఐ లెవల్స్ తీవ్రమైన కేటగిరీలో నమోదయ్యాయి. ఆనంద్ విహార్, బవానా, జహంగీర్‌పురి, ముండ్కా, నెహ్రూ నగర్, షాదీపూర్, సోనియా విహార్, వివేక్ విహార్, వజీర్‌పూర్‌లో గాలి నాణ్యత సూచీ చాలా అధ్వానంగా ఉంది. ఈ స్టేషన్లలో ఏక్యూఐ లెవల్స్ 400 కంటే ఎక్కువే నమోదైంది. తీవ్ర వాయుకాలుష్యంతో ప్రజలు ఆరోగ్య సమస్యలను నివేదిస్తున్నారు. ఉదయం 8:30 గంటలకు నగరంలో తేమ స్థాయిలు 97 శాతంగా ఉన్నాయి. రోజంతా మోస్తరు పొగమంచు కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ (ఎఓఆ) అంచనా వేసింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 27 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ప్రస్తుతం ఎన్‌సీఆర్ పరిధిలో గాలి విషపూరితంగా మారిన నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. 50శాతం మంది ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోం విధానాన్ని అమలు చేస్తున్నది. ఢిల్లీ ప్రభుత్వంలోని 80 విభాగాలు, వివిధ ఏజెన్సీలతో పాటు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం ఉద్యోగుల సంఖ్య దాదాపు 1.40 లక్షలుగా ఉన్నది. అలాగే, గురుగ్రామ్‌లోని ఐటీ కంపెనీలు సైతం ఉద్యోగులకు ఇంటి నుంచే పని చేసే అవకాశం కల్పిస్తున్నది. గురుగ్రామ్, సోనిపట్, ఫరీదాబాద్‌తో పాటు ఎన్‌సీఆర్‌లోని పలు నగరాల్లో కాలుష్యం కారణంగా కళాశాలలు మూతపడ్డాయి. భవన నిర్మాణం, కూల్చివేతలపై కూడా ప్రభుత్వం నిషేధం విధించింది. పలు వాహనాలను రాజధాని ప్రాంతంలోకి అనుమతించడం లేదు.



# కేబినెట్ విస్తరణకు ప్రభుత్వం కసరత్తు

### మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల అనంతరం విస్తరణ!!

### మైనారిటీలకు ప్రాధాన్యత ఇవ్వనున్న అధిష్టానం

### యువతకు అధిక అవకాశాలు కల్పించాలని కసరత్తు

### కొందరి శాఖలలలో మార్పు కూడా ఉండే అవకాశం

**హైదరాబాద్,నవంబర్22తెలుగు వెలుగు:**

ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కేబినెట్ విస్తరణకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తుండటంతో దానికంటే ముందే ముహూర్తం ఫిక్స్ కానుంది. ఆ తర్వాతా అసెంబ్లీ సమావేశాలు డిసెంబర్ 9 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో రైతు, కుల గణన సర్వే, మరియు ఆర్ ఓ ఆర్ చట్టంపై చర్చ జరగనుంది. ప్రభుత్వం ఇప్పటికే అనేక కీలక అంశాలను ఈ సమావేశాల్లో ముందుకు తీసుకురావడానికి సిద్ధమవుతోంది.డిసెంబర్ 7తో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన పదవీకాలంలో ఏడాది పూర్తి చేయనుంది. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల అనంతరం ఈ ప్రక్రియ వేగం పుంజుకోనుందని తెలుస్తోంది. నిజామాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి వంటి జిల్లాలకు ప్రస్తుతం కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడం, విస్తరణను మరింత కీలకంగా మారుస్తోంది.ఈ మంత్రివర్గ విస్తరణలో మైనారిటీలకు ప్రాధాన్యత ఇవ్వాలని, యువతకు అధిక అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి ఒక బెర్త్ కచ్చితంగా ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. విస్తరణలో తోడుగా కొన్ని శాఖల మార్పు కూడా ఉండే అవకాశం ఉంది. మొత్తం 6 మంత్రివర్గ స్థానాల కోసం 10 మంది ఎమ్మెల్యేలు పోటీ పడుతున్నారు. అదిలాబాద్ నుంచి ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వివేక్, గడ్డం వినోద్‌బీ నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి, మదన్ మోహన్ రావుబీ మహబూబ్ నగర్ మక్తల్ నుండి వాకిటి శ్రీహరి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఎస్టీ కోటాలో బాలునాయక్, నల్గొండ జిల్లాలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బలమైన ఆశావహులుగా ఉన్నారు.ఇదిలా ఉంటే రాష్ట్రంలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. ఆసరా పెన్షన్, రైతు భరోసా వంటి పథకాల అమలుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ పథకాలు ప్రజల్లో ప్రభుత్వం పై నమ్మకాన్ని పెంచేందుకు దోహదపడతాయని భావిస్తోంది. ఇదిలా ఉంటే కొండపోచమ్మ సాగర్ సమీపంలోని హరీష్ రావు ఫాం హౌస్ పై విచారణను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ చర్యతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కనుంది. ఇవన్ని రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారాయి . డిసెంబర్ సమావేశాలు, మంత్రివర్గ విస్తరణపై అందరి పోకస్ ఉంది.


....

# చత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

## పది మంది నక్సల్స్ హతం

**సుక్మా,నవంబర్22తెలుగు వెలుగు:**

చత్తీస్‌ఘడ్ లోని సుక్మాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పది మంది నక్సల్స్ హతం అయ్యారు. బెజ్జి పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు జరిగినట్లు బస్తర్ రేంజ్ ఐజీ పీ సుందర్‌రాజ్ తెలిపారు. అయితే నక్సలైట్లను మట్టుపెట్టిన తర్వాత డిస్ట్రిక్ రిజర్వ్ గార్డులు సంబరాలు చేసుకున్నారు. నక్సల్స్‌ను హతమార్చిన ఆనందంలో చిందేశారు. గన్నులు పట్టుకుని .. గుంపులుగా డ్యాన్స్ చేశారు. గిరిజన తెగల స్టయిల్‌లో నృత్యం చేశారు. కొరాజ్‌గూడ, దంతేస్పురం, నాగారం, బందార్పదార్ గ్రామాల్లోని అటవీ ప్రాంతాల్లో కొంటా, కిస్టారం ఏరియా కమిటీ నక్సల్స్ సంచరిస్తున్నట్లు సమాచారం రావడంతో.. ఉదయం ప్రత్యేక దళాలు ఆపరేషన్ చేపట్టాయి. ఆ ప్రాంతం నుంచి 10 మంది నక్సలైట్ల మృతదేహాలను రికవరీ చేసినట్లు ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. నక్సల్స్ నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇన్సాస్ రైఫిళు ,, ఏకే-47, ఎస్‌ఎల్‌ఆర్ గన్లను కూడా సీజ్ చేశారు.జిల్లా రిజర్వ్ గార్డులతో పాటు సీఆర్పీఎఫ్ దళాలు కూడా కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి.



# ఆదానీతో మోడీది ఆర్థిక బంధం

మొదటిపేజీ తరువాయి

దిగ్గజ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ లంచం వ్యవహారం తెలంగాణ రాజకీయాలను వేడెక్కిస్తోంది. అదానీ అంశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. అలాగే ప్రధాని మోదీపైనా నిప్పులు చెరిగారు. స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుంచి తెలంగాణ సర్కార్ రూ.100 కోట్లు తీసుకోవడం తప్పు కాదా అని కేటీఆర్ ప్రశ్నించడంపై మహేశ్ గౌడ్ స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి కేటీఆర్ విరాళం ఇచ్చినా తీసుకుంటామంటూ ఆయన చురకలు అంటించారు.అదానీ కుంభకోణాన్ని అమెరికా అధికారులు బట్టబయలు చేసినందున వెంటనే అతన్ని అరెస్టు చేయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. అదానీ దాదాపు రూ.2వేల కోట్ల మేర లంచాలు పంచారు. ఆయన అవినీతిపై రాహుల్‌గాంధీ ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ స్పందించలేదు. అర్హత లేకపోయినా అదానీకి రూ.వేల కోట్ల రుణాలు ఇచ్చారు. ప్రధాని మోదీ అండతో అనేక విమానాశ్రయ కాంట్రాక్టులు చేజిక్కించుకుని అవినీతి సామ్రాజ్యం స్థాపించారని అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అదానీపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపేందుకు తక్షణమే జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) ఏర్పాటు చేయాలని కోరారు. 2014 తర్వాత అదానీ సంపద ఎలా పెరిగిందో చూశాం. రూ.100 కోట్ల అవినీతి జరిగిందని చెప్పి సీఎంలను జైళ్లో వేశారు. రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడిన అదానీపై చర్యలేవని మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రశ్నించారు. అదానీకి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇంచు భూమీ ఇవ్వలేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తెలిపారు. నేరం రుజువైతే అదానీతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకుంటామని ఆయన తేల్చి చెప్పారు. అదానీ అరెస్టయితే ప్రధాని మోదీ రాజీనామా తప్పదని టీపీసీసీ చీఫ్ జోస్యం చెప్పారు. అదానీ ఆర్థిక నేరంలో మోదీకీ భాగస్వామ్యం ఉందంటూ మహేశ్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. అదానీని వెంటనే అరెస్టు చేయాలని, లంచం అంశంపై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదానీ అరెస్టయితే అనేక అంశాలు బయటకి వస్తాయని చెప్పుకొచ్చారు. మోదీ ప్రభుత్వంలో ఆయన వేల కోట్ల లబ్ది పొందారని, అదానీ ఆగడాలపై రాహుల్ ఎన్నిసార్లు ప్రశ్నించినా మోదీ కనీసం స్పందించలేదని మహేశ్ గౌడ్ మండిపడ్డారు. అర్హత లేకున్నా అదానీ రుణాలు పొందారని, ఆయన వల్ల ప్రజలపై పెను భారం పడిందని ఆగ్రహించారు. అనేక దేశాలనూ అదానీ మోసం చేశారంటూ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కెన్యా దేశం మాదిరిగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదానీతో చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. అదానీ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ.. ఢిల్లీలో ఒకలా తెలంగాణలో మరోలా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. అదానీ అవినీతిపరుడు అయినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నీతిపరుడు ఎలా అవుతాడో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుంచి రేవంత్ రెడ్డి సర్కార్ రూ.100 కోట్లు తీసుకోవడం తప్పు కాదా అంటూ ప్రశ్నించారు. కోహినూరు హోటల్లో మంత్రి పొంగులేటి, అదానీ రహస్య సమావేశం నిజం కాదా అంటూ ధ్వజమెత్తారు. అదానీతో దేశానికి నష్టమైతే తెలంగాణకు నష్టం కాదా అంటూ ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే అదానీతో తెలంగాణ సర్కార్ చేసుకున్న ఒప్పందాలు వెంటనే రద్దు చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మహారాష్ట్ర వెళ్లి అదానీని గజదొంగ అని చెప్పిన రేవంత్.. తెలంగాణలో మాత్రం ఆయనకు గజమాల వేశారంటూ ధ్వజమెత్తారు.

# అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. భారాస తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితోపాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్‌లను స్పీకర్ స్వీకరించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబరు 9న దీన్ని విచారించిన సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలని తీర్పు వెలువరించారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి వి. నరసింహాచార్యులు దాఖలు చేసిన అప్పీళ్లపై ఇటీవల వాదనలు ముగియగా తీర్పును వాయిదా వేసింది. తాజాగా స్పీకర్ తీసుకోవాలంటూ శుక్రవారం ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది. దీంతో జంపింగ్ జంపాగ్‌లకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పారటీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకునేలా అదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా టైం ఫ్రేమ్ ఫిక్స్ చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం వినోద్ కుమార్‌కు సింగిల్ బెంచ్ ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఆదేశాలను సవాలు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్ చేశారు. అసెంబ్లీ కార్యదర్శి రిట్ అప్పీల్‌పై హైకోర్టు తీర్పు ప్రకటించింది. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు డివిజన్ బెంజ్ స్పష్టం చేసింది. స్పీకర్‌కు ఏలాంటి నిర్దుష్ట సమయం అంటూ లేదని హైకోర్టు తేల్చిచెప్పింది. తగిన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు కొట్టేవేసింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై 10వ షెడ్యూల్ ప్రకారం నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు సీజే ధర్మాసనం సూచించింది

# సన్నాలకు 500 బోనస్ విడుదల

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తామని ప్రకటించడంతో సన్న రకాల ధాన్యం మార్కెట్లోకి పోటెత్తుతోంది.ఈ వానాకాలం సీజన్?లో 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. గతానికి భిన్నంగా దొడ్డు రకాల సాగు తగ్గి, సన్నాల సాగు పెరిగింది. సన్నాలకు సర్కార్ రూ.500 బోనస్ ప్రకటించడంతో వీటి సాగు గతంతో పోలిస్తే ఏకంగా 61శాతం పెరిగింది. పోయినేడు వానాకాలంలో వరి సాగు విస్తీర్ణంలో సన్నాల వాటా 25.05 లక్షల ఎకరాలు (38 ?) ఉంటే.. ఈ సారి అది 40.44 లక్షల ఎకరాలకు పెరిగింది. గత ఏడాది వానాకాలంలో 40.89 లక్షల ఎకరాల్లో దొడ్డు వడ్లు సాగైతే, ఈసారి అది 26.33 లక్షల ఎకరాలకు తగ్గింది. సాగు గణనీయంగా పెరగడంతో దిగుబడిలోనూ సన్న ధాన్యం రికార్డులు సృష్టిస్తోంది. ఈ యేడు సన్న వడ్ల దిగుబడి దాదాపు 93.33 లక్షల టన్నులు ఉంటుందని సర్కారు అంచనా వేసింది. దీంతో రాష్ట్రంలో ఇప్పుడు ఏ మిల్లు చూసినా, ఏ కొనుగోలు సెంటర్ చూసినా సన్న వడ్ల రాసులే కనిపిస్తున్నాయి. సన్నవడ్ల కొనుగోలు కోసం ప్రభుత్వం 7,500 సెంటర్లు ఏర్పాటు చేసింది సర్కార్. కనీస మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ ఇస్తోంది ప్రభుత్వం. ఖాతాల్లో ధాన్యం సొమ్ముతో పాటు బోనస్ కూడా జమ అవుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇవాళ పలువురు రైతులకు సన్నాల బోనస్ మెస్సేజ్ లు వచ్చాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోరుట్ల కు చెందిన ఓ రైతు 46 క్వింటాళ్ల 800 గ్రాముల ధాన్యం విక్రయించగా.. 23,400 రూపాయల బోనస్ మొత్తం తెలంగాణ గ్రామీణ బ్యాంకులోని ఆయన ఖాతాలో జమైనట్లు మెస్సేజ్ వచ్చింది. బాదావత్ నరేశ్, హాతియా తండా, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా నామూడెకరాల్లో పండిన వడ్లను పాలేరు ఐకేపీ సెంటర్ లో మూడు రోజుల కిందట కాంటా వేశారు. 59 క్వింటాళ్ల 20 కేజీలు అయ్యాయి. వాటికి సంబంధించిన డబ్బులు లక్షా 37 వేల 344 రూపాయలు వచ్చాయి. కనీస మద్దతు ధర 2,320 చొప్పున కొనుగోలు చేశారు. ఈ డబ్బులను నా ఖాతాలో ప్రభుత్వం వేసింది. వడ్లకు సంబంధించిన బోనస్ కూడా నిన్న సాయంత్ర మా ఖాతాల్లో వేసింది. నాకు 29,600 బోనస్ సొమ్ము వచ్చాయి..

# అమెరికాలో హైదరాబాద్ యువకుడి మృతి

**హైదరాబాద్,నవంబర్22తెలుగు వెలుగు:**

అగ్రరాజ్యం అమెరికాలో చదువులు, ఉద్యోగాల కోసం భారత్ నుంచి ఏటా వేల మంది వెళ్తున్నారు. కొందరు అక్కడే స్థిరపడుతున్నారు. ఇటీవల అమెరికా విడుదల చేసిన జాబితా ప్రకారం ప్రస్తుతం అమెరికాలోని యూనివర్సిటీల్లో భారతీయ విద్యార్థులే అధికంగా ఉన్నారు. దీనిని బట్టి భారతీయులు ఏస్థాయిలో అగ్రరాజ్యం బాట పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇక అమెరికా వెళ్లిన వారు అక్కడ వేర్వేరు కారణాలతో మరణిస్తున్నారు. కొందరు రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందుతుండగా, కొందరు వాటర్ ఫాల్స్‌లో పడి మృతిచెందారు. కొందరు ఆత్మహత్య చేసుకున్నారు. తాజాగా మరో భారతీయుడు అమెరికాలో మృతిచెందాడు. గన్ మిస్‌ఫైర్ కావడంతో ఈ ఘటన జరిగింది.అమెరికాలోని జార్జియా రాష్ట్రంలోని అట్లాంటాలో తెలంగాణలోని ఉప్పల్‌కు చెందిన విద్యార్థి అరుణ్ రెడ్డి(23) ఉంటున్నాడు. నవంబర్ 13న అతని పుట్టిన రోజు. అదే రోజు అతను తన హంటింగ్ లైసెన్స్‌డ్ గన్ శుభ్రం చేస్తుండగా మిస్ ఫైర్ అయింది. ఈ ఘటనలో అరుణ్‌రెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ వార్త తెలుసుకున్న తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఒక్కగానొక్క కొడుకు తిరిగిరాడనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. బీబీనగర్ పోచంపల్లి మండలం పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన వ్యాపారి పాల్వాయి సుదర్శన్‌రెడ్డి దీప దంపతులు ఉప్పల్ బ్యాంక్ కాలనీలో నివాసం ఉంటున్నారు. వీరికి ఒక్కగానొక్క కొడుకు అరుణ్‌రెడ్డి(24) ఉన్నాడు. గతేడాది డిసెంబర్‌లో అమెరికాలోని జార్జియా స్టేట్ అట్లాంటా పట్టణంలోని కెనిస్సా యూనివర్సిటీలో ఎంఎస్ చదివేందుకు వెళ్లాడు. నవంబర్ 13న తన స్నేహితుల మధ్యనే పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నాడు. తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు ఆరుణ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదే రోజు ఉదయం 10 గంటలకు తన హంటింగ్ లైసెన్స్‌డ్ గన్‌ను శుభ్రం చేయడం ప్రారంభించాడు. ఈ సమయంలో మిస్‌ఫైర్ అయింది. దీంతో తూటా అరుణ్ ఛాతీలో నుంచి దూసుకెళ్లింది. దీంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

## చెరువుల ఆక్రమణలపై

# హైడ్రా దృష్టి

మొదటిపేజీ తరువాయి

పలు కీలక అంశాలపై చర్చించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కనుమరుగైన చెరువులపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు. చెరువులకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను అధికారులు నిర్ణయించారు.'ఐఎండీ 1875లో ఏర్పడింది. హైడ్రా జీహెచ్‌ఎంసీలో భాగం కాదు. ఇది వరకు ఈవీడీఎం పేరుతో జీహెచ్‌ఎంసీలో భాగంగా ఉండేది.. అప్పుడు ఐఏఎస్‌లు, కమిషనర్లు ఉండేవారు. ఇప్పుడు సెపరేట్ వింగ్‌గా ఏర్పడింది. హైడ్రాకు మొదటి కమిషనర్‌గా ఉండటం సంతోషంగా ఉంది.దేశంలోనే మొదటి సారి హైడ్రా తీసుకొచ్చారు. కేవలం జీహెచ్‌ఎంసీలో మాత్రమే కాకుండా చుట్టుపక్కల ఉన్న మరో 27 మునిసిపాలిటీల పరిధిలో హైడ్రా పనిచేస్తుంది.. వాటర్ బాడీస్, గవర్నమెంట్ ల్యాండ్స్, పబ్లిక్ అసెట్స్, లేక్స్ ఆక్రమణలకు గురవుతున్నాయి.. వాటికోసం హైడ్రా పనిచేస్తుంది. హైదరాబాద్ అంటేనే గొలుసు కట్టు చెరువులు.. ఒక చెరువుకు మరో చెరువుకు కనెక్టివిటీ ఉండేది..ఇప్పుడు కనెక్టివిటీ లేదు. నాలాలు కూడా సరిగా లేవు. గట్టి వర్షం పడితే ముంపుకు గురవుతాయి..దివి సీమ ఉప్పెన వచ్చినప్పుడు 10వేల మంది చనిపోయారు. పేదరికం వల్ల చాలామంది ముందస్తు సమాచారం లేకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయారు.'ఐఎండీ వల్ల ముందే ఊహించగలుగుతున్నారు.. డిజాస్టర్స్‌లో కూడా మార్పులు వస్తున్నాయి..దేశంలో అర్బనైజేషన్ పెరుగుతుంది.తెలంగాణలో అర్బనైజేషన్ పెరుగుతుంది. వెహికిల్ పాపులేషన్ 80 లక్షలుగా ఉంది. సిటీ ట్రాఫిక్ అడిషినల్ సీపీగా కూడా ఉన్నాను. 2, 3 సెంటిమీటర్ల వర్షం పడితే మూడు, నాలుగు గంటలు ట్రాఫిక్ జామ్ అవుతుంది. మెట్రో సిటీలలో వాతావరణ మార్పులు ఎక్కువగా ఉన్నాయి. క్లౌడ్ బరస్ట్ కూడా పెరుగుతున్నాయి. నాలాలు, చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి.. వర్షం పడినప్పుడు వరద నీరు ఇంకడానికి చాలా సమయం పడుతుంది. సాయంత్రం 4, 5 గంటలకు వర్షం పడితే భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.. ఆ నీరు ఇంకడానికి మార్గాలు లేవు.. సిటీలో 150 వాటర్ లాగింగ్స్ ఉన్నాయి. అర్బన్ డిజాస్టర్‌ల మీద ఫోకస్ పెట్టాలి.157 ఏడబ్ల్యూఎస్ స్టేషన్స్ ఉన్నాయి.. ఇంకా కావాలి. ప్రతి 15నిమిషాలకు బెంగుళూరులో ఏడబ్ల్యూఎస్ స్టేషన్‌ల నుంచి డేటా కలెక్ట్ చేస్తారు.. మనం కూడా దీనికి మారాలి. సిటీలో వెదర్ రెడర్స్ కావాలి..జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వంటి హిల్ ఏరియాల్లో పెట్టాల్సిన అవసరం ఉంది. వెదర్ అలర్ట్స్ స్పెసిఫిక్‌గా ఉండాలి. ఇక్కడ వర్షం పడుతుందని కాకుండా ఇక్కడ పడదని చెప్పేలా వెదర్ అలర్ట్స్ ఉండాలి. వర్షాలు పడుతున్నపుడు గంటల తరబడి ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవడం వల్ల ఎకనామికల్ లాస్ కూడా ఏర్పడుతుంది..హైడ్రా, ఐఎండీతో కలిసి పనిచేస్తుంది. అర్బన్ డిజాస్టర్స్ కో సంబంధించి ఐఎండీతో కలిసి పనిచేస్తుంది. నేను మెకానికల్ ఇంజనీర్‌ని, అయినా వీటి గురించి తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాను. ప్రజలు వెదర్ అలర్ట్స్‌ని సీరియస్‌గా తీసుకునేలా హైడ్రా పని చేస్తుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు.

# ప్రాణాలు పోయినా భూములివ్వం..

## కందుకూరు, కొడంగల్‌లో తిరగబడ్డ రైతులు

**హైదరాబాద్,నవంబర్22తెలుగు వెలుగు:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నికంకుశంగా వ్యవహరిస్తున్నది. భూసేకరణ పేరుతో నిర్బంధకాండ కొనసాగిస్తున్నది. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా రైతుల భూములను లాక్కుంటు న్నది. ఫార్మా సిటీ పేరిట లగచర్ల రైతులు తిరగబడిన ఘటన మరువకముందే తాజాగా రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు, కొంగరకలాన్‌లో మరోసారి రైతులు తిరగబడ్డారు. ప్రాణం పోయినా ఫ్యూచర్ సిటీకి మా భూములు ఇవ్వమని స్పష్టం చేశారు. భూములు ఇచ్చే ప్రసక్తే లేదంటూ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. భారీ ఎత్తున పోలీసులను మోహరించి సర్వే పనులు చేపపడుతున్నారు.కాగా,30 వేల ఎకరాల్లో ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ నిర్మించనున్నది. హైదరాబాద్ నగర శివార్లలో నిర్మించాలని తలపెట్టిన ఫ్యూచర్ సిటీ కోసం అదనంగా 16 వేల ఎకరాలను సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిం ది. ఇప్పటికే ప్రభుత్వం దాదాపు 13,973 ఎకరాల భూమిని సిద్ధం చేసింది. దీనికి అదనంగా 16 వేల ఎకరాలకు పైగా భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించాలని సర్కారు నిర్ణయించింది. అంటే మొత్తం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేయనుంది. ఫ్యూచర్ సిటీ కోసం అదనంగా16 వేల ఎకరాలను ల్యాండ్ పూలింగ్ విధానంలో సేకరించనున్నారు.

# డిసెంబర్ 15,16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు

## తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,నవంబర్22తెలుగు వెలుగు:**

తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలో 783 గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ కోసం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైంది. డిసెంబర్ 9వ తేదీ నుంచి హాల్ టిక్కెట్‌లో కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. డిసెంబర్ 15,16 తేదీల్లో పరీక్షల్ని నిర్వహిస్తారు.తెలంగాణ గ్రూప్-2 రాత పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ 9వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ మేరకు పరీక్షల టైం టేబుల్ టీజీపీఎస్సీ విడుదల చేసింది.తెలంగాణలో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి డిసెంబరు 15, 16 తేదీల్లో రాత పరీక్షలు జరుగుతాయని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. గ్రూప్ 2 హాల్ టికెట్లు డిసెంబరు 9 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయనికమిషన్ పేర్కొంది. తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల టైంటేబుల్, సూచనలతో కూడిన వివరాలను వెబ్‌సైట్‌లో విడుదల చేశారు. ప్రతి పేపరులో 150 ప్రశ్నలుంటాయి. 150 మార్కులకు పరీక్ష జరుగుతుంది.

# 26న ఓయూలో జాబ్‌మేళా

**హైదరాబాద్,నవంబర్22తెలుగు వెలుగు:**

ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 26 న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690